# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 10 డిసెంబర్ 2023 16 పేజీలు




**రాజన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ జాయింట్ కమీషనర్ రామకృష్ణ**




16 లో..

## ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసిన
# సింగరేణి



**84 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు**

**27వ తేదీనే 12 కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు**

**ఓటు హక్కు వినియోగించుకోనున్న 39,738 మంది కార్మికులు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో 27న జరుగనున్న కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసింది. శనివారం సాయంత్రం జారీ చేసిన సర్క్యులర్‌లో పోలింగ్ కేంద్రాలకు సంబంధించి వివరాలను వెల్లడించారు. సింగరేణి వ్యాప్తంగామొత్తం 11 ఏరియాలకు గాను 84 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, పోలింగ్ ముగిసిన తరువాత ఆయా రీజియన్లలో 12 చోట్ల కౌంటింగ్ నిర్వహిస్తున్నట్లు యాజమాన్యం పేర్కొంది.

2 లో..




## మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ఐఎన్‌టియుసి సింగరేణి ఎన్నికల
# మేనిఫెస్టో విడుదల

**గోదావరిఖని, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల మంత్రిగా నియమితులైన దుద్దిళ్లశ్రీధర్‌బాబును ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.

16 లో..

## వేములవాడ ఏరియా ఆసుపత్రిలో వైద్యుని నిర్లక్ష్యంతో
# పసికందు మృతి



2లో...

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా గర్భంలోనే శిశువు మరణించిన ఘటన వేములవాడలో చోటు చేసుకుంది. వైద్యుల కారణంగానే శిశువు మరణించాడని బంధువులు ఆసుపత్రి ముందు నిరసన వ్యక్తం చేశారు.

## ప్రభుత్వం ప్రతి పథకాన్ని
# అమలు చేస్తుంది

- రాజీవ్ ఆరోగ్యశ్రీ నిరుపేద వర్గాల్లో ఆత్మస్థైర్యం నింపింది
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి
- వయస్సు పరిమితి లేకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతి పథకాన్ని అమలు చేస్తుందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం నిరుపేద వర్గాల్లో ఆత్మస్థైర్యం నింపిందని మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్‌నేత, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు.



2 లో..

# ప్రభుత్వం ప్రతి పథకాన్ని అమలు చేస్తుంది






**మొదటి పేజి తురువాయి..**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర మహిళలకు మహాలక్ష్మి పథకం పేరిట ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం,ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షలు పెంచే మరో పథకాన్ని జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియంలో శనివారం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష,ఆర్టీసి రీజనల్ మేనేజర్ సూచరితతో కలిసి జండా ఊపి ప్రారంభించారు.మహాలక్ష్మి పథకం కింద బస్సులో ప్రయాణించే మహిళలకు జీరో టికెట్ జారీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన 6 గ్యారంటీల అమలుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేగం పెంచిన సంగతి తెలిసిందేనని పేర్కొన్నారు.ఈ సందర్భంలో శనివారం రెండు పథకాలను అమల్లోకి తీసుకువచ్చిందని వివరించారు.కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు జారీచేసే వివిధ గుర్తింపు కార్డులను చూపించాల్సి ఉంటుందన్నారు.ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయం అమలుకు అవసరమైన ఏర్పాట్లు ప్రభుత్వం పూర్తిగావించిందని అన్నారు.మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని మహిళలతో పాటు బాలికలు,ఉద్యోగులు,ట్రాన్స్ జెండర్స్‌కు కూడా వర్తిస్తుందని వివరించారు.సమాజాన్ని తీర్చిదిద్దడంలో మహిళల పాత్ర కీలకమని చెబుతూ కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ పుట్టినరోజు పురస్కరించుకొని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని,రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచి అమలు చేస్తున్నామని జీవన్‌రెడ్డి తెలిపారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టారని దీంతో నిరుపేదలకు కార్పొరేట్ వైద్య సదుపాయాలు అందించమని ఇప్పుడు 10 లక్షలకు పెంచామని వివరించారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో ఆర్టీసి బాధ్యత మరింత పెరిగిందన్నారు.గత నాలుగేళ్ల క్రితం చనిపోయిన బస్సు రూట్లను బస్సులను నడిపించాలని ఆర్ఎంకు సూచించారు.ఆర్టీసి బస్సుల్లోనే భద్రతతో కూడిన రవాణా సౌకర్యం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కమిట్‌మెంట్ ఉన్న నాయకుడని ఇచ్చిన హామీలను నెరవేరుస్తాడన్నారు.జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష మాట్లాడుతూ మహిళలకు చేయూత నివ్వడానికే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితని 10 లక్షలకు పెంచి పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై రెండు రోజుల్లోనే రెండు పథకాలకు శ్రీకారం చుట్టడం పట్ల పలువురు మహిళలు హర్షం వ్యక్తం చేశారు.స్టూడెంట్స్‌కు సువర్ణవకాశమని తెలిపారు.మహిళలు సంతోషంగా ఉంటేనే సమాజం బాగుంటుందని పేర్కొన్నారు.అనంతరం మహాలక్ష్మి పథకం తీరును ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి గాను జగిత్యాల,కోరుట్ల,మెట్‌పల్లి డిపోల బస్సులను సుందరంగా తీర్చిదిద్ది,పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిఎస్ఆర్టీసి కరీంనగర్ రీజనల్ మేనేజర్ సుచరిత,డిపో మేనేజర్ సునీత,మాజీ మున్సిపల్ చైర్మన్లు విజయలక్ష్మి, నాగభూషణం, కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్, సర్పంచులు తాటిపర్తి శోభారాణి, పోగళ్ల సంధ్యారాణి,ఎంపిపి మసర్థి రమేష్,ఎంపిటిసి విజయలక్ష్మి, మన్సూర్ అలీ, రఘువీరగౌడ్,డిఇ రాజేశ్వర్,డిపివో దేవరాజు, జిల్లా అధికారులు నరేష్, రవీంధర్, ఆర్డీవో వంశీధర్, జగన్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, గాయత్రి, మధురిమ, మమత, నిహారిక, మహిళలు పాల్గొన్నారు.



## వేములవాడ ఏరియా ఆసుపత్రిలో వైద్యుని నిర్లక్ష్యంతో పసికందు మృతి

**మొదటి పేజి తురువాయి..**

బోయినపల్లి మండలం జగ్గారావుపల్లి గ్రామానికి చెందిన అమూల్య కాన్పు కోసం వేములవాడ ఏరియా ఆసుపత్రికి మూడు రోజుల క్రితం వచ్చింది. ఆపరేషన్ చేసి డెలివరీ చేయాలని బంధువులు వైద్యులను కోరగా డాక్టర్ బందుబాటులో లేదని సిబ్బంది చెప్పినట్లు బంధువులు ఆరోపించారు. అప్పటికే తీవ్ర కడుపునొప్పితో బాధ పడుతున్న అమూల్యను వైద్యులు గమనించి ఆపరేషన్ చేసి శిశువును బయటకు తీయడంతో కడుపులోనే శిశువు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో కోపోద్రిక్తులైన బంధువులు వైద్యుల నిర్లక్ష్యం కారణగానే శిశువు మృతి చెందిందని ఆసుపత్రి ముందు నిరసన వ్యక్తం చేశారు. ఇందుకు బాధ్యులైన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు.



## మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి

**ఆర్టీసి రీజినల్ మేనేజర్ సుచరిత**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారితకు కృషి చేస్తుందని అందులో భాగమే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణమని కరీంనగర్ ఆర్టీసి రీజనల్ మేనేజర్ సుచరిత అన్నారు.జగిత్యాలలో శనివారం మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ,జిల్లా కలెక్టర్, ఆర్ఎం సూచరిత జగిత్యాల ఆర్టీసి డిపో మేనేజర్ సునితతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్ఎం సూచరిత మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల,మెట్‌పల్లి డిపో మేనేజర్లు మహిళలు కావడం రాష్ట్రంలో మహిళా సాధికారతకు అడుగులు పడుతున్నాయనడానికి నిదర్శనమన్నారు. కరీంనగర్ రీజియన్ పరిధిలోని 11 డిపోలున్నాయని అందులో 810 బస్సులుండగా ప్రతిరోజూ మూడన్నర లక్షల కిలోమీటర్లు నడుస్తూ 2.50 లక్షల మంది ప్రయాణికులను వివిధ ప్రాంతాలకు చేరవేస్తూ ఆర్టీసి ప్రజల్లో మంచి ఆదరణ పొందుతుందని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలోని 3 డిపోల్లో 200 బస్సులు 75 వేల కిలోమీటర్లు బస్సులు తిరుగుతూ 55 వేల మంది ప్రయాణికులను ప్రతిరోజూ చేరవేస్తున్నాయని సూచరిత అన్నారు.ఆర్టీసి బస్సుల్లో ప్రయాణించి ఆదరించాలని కోరారు.ఎలాంటి ఇబ్బందులు లేకుండా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని ఆర్ఎం తెలిపారు.



## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి





**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- మహాలక్ష్మి, చేయూత పథకాలను జిల్లాలో ప్రారంభించిన కలెక్టర్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రభుత్వం అందించే వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రామగుండంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన మహాలక్ష్మి, చేయూత పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరీతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం రెండు కొత్త పథకాలను ప్రజల కోసం ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. చేయూత పథకం కింద రాజీవ్ ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితిని 5లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచడం జరిగిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద 1600 రకాల రోగాలకు 1300 ఎంపానల్మెంట్ ఉన్న ఆసుపత్రులలో చికిత్స అందించడం జరుగుతుందని, ఈ రోజు నుంచి 10లక్షల వరకు నగదు రహిత చికిత్స ప్రజలకు అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ అన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకైనా మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఆర్టీసీలోని పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్‌బస్సులలో ఉచితంగా ప్రయాణించవచ్చని, మహిళలు వారి దగ్గర ఉన్న ప్రభుత్వ గుర్తింపు కార్డుబస్సులో చూపించి ఉచిత ప్రయాణం చేయవచ్చని అన్నారు. అనంతరం మహాలక్ష్మి, చేయూత పథకాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణాన్ని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, రామగుండం వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్, ఆర్టీసీ ప్రతినిధులు, ఆరోగ్య శ్రీ ప్రతినిధి సతీష్ కుమార్, వివిధ ప్రజా ప్రతినిధులు, తదితరులున్నారు.

## ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి చేసిన సింగరేణి

**మొదటి పేజి తురువాయి..**

సింగరేణి సంస్థలోని కార్పొరేట్‌లో 5 పోలింగ్ కేంద్రాలు, కొత్తగూడెంలో 6 పోలింగ్ కేంద్రాలు, ఇల్లందులో 3, మణుగూర్‌లో 7, రామగుండం డివిజన్ 1లో 11, రామగుండం డివిజన్ 2లో 6, రామగుండం డివిజన్ 3లో 6, భూపాలపల్లిలో 9, బెల్లంపల్లిలో 5, మందమర్రిలో 11, శ్రీరాంపూర్‌లో అత్యధికంగా 15 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు సింగరేణి యాజమాన్యం పేర్కొంది. రామగుండం రీజియన్‌లోని ఆర్జీ 1, 2, 3 ఏరియాలకు సంబంధించిన కౌంటింగ్ ప్రక్రియను గోదావరిఖనిలోని ఆర్జీ 1 కమ్యూనిటీ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు సర్క్యూలర్‌లో పేర్కొంది.



# ఆరు గ్యారెంటీలను విస్మరిస్తే ప్రజల గొంతుకగా నిలుస్తాం

**పెద్దపల్లి బిఎస్‌పి అసెంబ్లీ ఇన్‌ఛార్జి దాసరి ఉష**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను విస్మరిస్తే ప్రజల గొంతుకగా నిలుస్తామని పెద్దపల్లి బిఎస్‌పి అసెంబ్లీ ఇన్‌ఛార్జి దాసరి ఉష అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా బీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. నియోజక వర్గం ప్రధానంగా ప్రజలకు కావాల్సిన అంశాలను వివరించారు. ముందుగా అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన నేడు పెద్దపల్లి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన చింతకుంట విజయ రమణా రావుకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజక వర్గాన్ని ఇండస్ట్రీయల్ ఏరియాగా ఏర్పాటు చేసి, చిన్న కుటీర పరిశ్రమలతో మహిళా లోకానికి, యువకులకు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కల్పించాలని అన్నారు. అనుమతి లేని మద్యం దుకాణాలను బెల్ట్ షాపులను నిర్మూలించాలని అన్నారు. అక్రమ మట్టి దందాలు, ఇసుక మాఫియా చేసిన నాయకులను ఆధారాలతో బయట పెట్టాలని అన్నారు. ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన బౌద్ధ స్థూపాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని అన్నారు. పెద్దపల్లి బస్సు డిపో ఏర్పాటు చేసి, ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. అన్యాయం, అవినీతి ఎక్కడ జరిగినా ముందు వరుసలో బిఎస్‌పి ఉండి ప్రజల శ్రేయస్సు కోసం అలుపెరగని పోరాటం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్, జిల్లా మహిళా కన్వీనర్ పూరెల్ల స్వప్న గౌడ్, అసెంబ్లీ అధ్యక్షులు బొంకూరి దుర్గయ్య, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సాతూరి అనిల్, పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారద, పెద్దపల్లి మాజీ జడ్పీటిసి ఈర్ల కొమురయ్య, పెద్దపల్లి జడ్పీటిసి బండారి రామ్మూర్తి, పెద్దపల్లి పట్టణ మాజీ కౌన్సెలర్ మద్రిపల్లి సతీష్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బోయిని రంజిత్, నాయకులు అల్లెపు చంద్రశేఖర్, బొంకూరి సాగర్, బొంకూరి అన్వేష్, ఎండి.సొహెల్, రమేష్, రిట్టం ప్రశాంత్, శ్రావణ్ తదితరులున్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే కాంగ్రెస్ నైజం

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని సెంటినరికాలని మార్కెట్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయంలో భాగంగా మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలందరికి ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్న మాటను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందన్నారు. పదవి బాద్యతలు చేపట్టిన రెండ్రోజుల్లోనే అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం శ్రీపాధ భవన్ లో సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి కాంగ్రేస్ పార్టీ తీసుకున్న నిర్ణయానికి మహిళలందరికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటిశాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఫోటోలకు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ తో పాటు ఆయా గ్రామాల్లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. వీరితోపాటు తెలంగాణ ఉద్యమకారులు కూడా సోనియాగాంధీ జన్మదినాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా జనవేన సదయ్య, సర్పంచి ఒరుగంటి కొమురయ్య, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, మాజీ ఎంపీటీసీ రావిసదానందం, పోశాల సదానందం, కలగన రమేష్, పనాస మల్లయ్య, వెల్తురు రమేష్, నాయకులు అల్లం దేవేందర్, బంగారు రమేష్, సబ్బని రాజమల్లు, మాదాసు సతీష్, ఎండి మున్నీర్, శివరామకృష్ణ, జనగామ రవి, పాలకాని కనుకయ్య, పొట్యాల మొండయ్య, ద్యాగేటి రామచంద్రం, రాణవేణ క్రాంతి, కనుకేష్, మేడి అశోక్‌గౌడ్, ఎండి రహీం ఖాన్, గోలి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

పాలకుర్తి, ప్రభాతవార్త.



కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పాలకుర్తి మండలంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, కేశోరాం సిమెంట్ కర్మాగారం కాంట్రాక్ట్ కార్మికసంఘం అధ్యక్షుడు సూర సమ్మయ్య నేతృత్వంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సూర సమ్మయ్య మాట్లాడుతూ సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఆమె దయతోనే తెలంగాణ ఏర్పడిందని, ఆమె ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని సూర సమ్మయ్య ఆకాంక్షించారు. తెలంగాణ ప్రజలు సోనియా గాంధీ రుణం ఏం చేసిన తీరదని అన్నారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మరో ప్రధాన కార్యదర్శి పాత రవీందర్‌తోపాటు జయ్యారం ఎంపిటిసి గంగాధర రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అరుకుల్ల సతీష్, కన్నాల, బసంతనగర్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బూతగడ్డల రమేష్, గద్దల మహేందర్‌తోపాటు కాంగ్రెస్ క్రియా శీల నాయకులు సూర సంతోష్, రాణాపూర్ మాజీ సర్పంచ్ స్వరూప బాలసాని కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ గౌసియా బేగం, ఇతర కాంగ్రెస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ జ్యోతి శంకర్ తదితరులున్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేయిత్రి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ కార్డులో ఇచ్చిన మాట ప్రకారం రెండు పథ కాల అమలుకై సంతకాలు చేసిన ప్రారంభించిన సందర్భంగా వేడుకలను శని వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్‌కు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించారు. ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేశారు. నాయకురాల్లు ఈర్ల స్వరూప, గొపగాని భాగ్యలక్ష్మి, సునీత, శోభ, ఉమా, చంద్రకళ, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, మున్సిపల కౌన్సెలర్ బూతగడ్డ సంపత్, తాడూరి పుష్పకళ, శ్రీమాన్, కదర్ల శ్రీనివాస్, కటుకూరి సుధాకర్ రెడ్డి, గుర్రాల రాజు, ఈర్ల నరేష్, ఒదెలు యాదవ్, నక్క సంతోష్, నక్క సతీష్, చంద్రగిరి రవి, దూడం మూర్తి, రాజేశం, రామస్వామి తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

### పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గూడపు నర్సయ్య(60) అనే వ్యక్తి శనివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై ఉమాసాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గత కొంత కాలం నుండి తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతుండగా చికిత్స నిమిత్తం వివిధ హాస్పిట్‌లో తిరిగిన కూడా ఆరోగ్యం బాగు పడకపోవడంతో మద్యానికి బానిసయ్యాడు. కాగా గుర్తు తెలియని పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వెంటనే మెట్‌పల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని కూతురు హేమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ అధ్యక్షతన స్థానిక అమరవీరుల స్థూపం ఎదుట జన్మదిన వేడుకలను నిర్వహించారు. సోనియా జన్మదినం పురస్కరించుకుని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కొనియాడారు. సోనియాకు అనుకూలంగా నినాదాలు చేశారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రాష్ట్ర ముఖ్య రేవంత్‌రెడ్డి రెండు గ్యారంటీలను అమలు చేశారన్నారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్, ఎంపీటీసీ పర్శురాములు, మహిళా మండలి అధ్యక్షురాలు మేడ రమణ, వార్డు సభ్యులు నుస్రత్, నాయకులు ఎడబోయిన ప్రభాకర్, అక్భరోద్దిన్, నర్సింలు, అంజాగౌడ్, గౌరి శంకర్, కొక్కు రాజం, గుడికాడి కుమార్, లచ్చయ్య, గడ్డపురం బిక్షపతి, అంజాగౌడ్, జంగం రాజు, ఎండి అజాం, అన్వర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎలిగేడులో సోనియా జన్మదిన వేడుకలు

ఎలిగేడ్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ 77వ జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎలిఒగేడు మండల కేంద్రంలో సోనియా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వీట్లును పంపిణీ చేసి సబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షులు సామ రాజేశ్వర్‌రెడ్డి, సర్పంచులు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీని తెలంగాణ ప్రజలు మరిచిపోవద్దన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు అమలు చేస్తామన్న మాటను సోనియా జన్మదినం సందర్భంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బూర్ల సింధుజ, శ్వేత, సంతోష్‌రావు, గొల్లె కావేరి భూమేష్, సింగిరెడ్డి, ఎల్లవ్వ, రాజేశ్వర్‌రెడ్డి, అర్చన, పెల్లి వెంకటేశ్వరరావు, ఎలిగేడు ఉపసర్పంచి కె వెంకటేశ్వరరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్లు శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాయకులు పుల్లారావు, బూర్ల సత్యం, వెంకటేశ్వరరావు, బూర్ల సత్యనారాయణ, మామిడాల రమేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త







పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, కౌన్సిలర్ తిరుమల వసంతగంగాధర్‌లు మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మహాతల్లి సోనియా గాంధీ యన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టిందని, అట్టి పథకాన్ని మహిళలచే పెద్ద ఎత్తున ప్రారంభించామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలంతా బస్సులో ఉచితంగా ప్రయాణం చేయవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల ఇచ్చిన 6 గ్యారెంటీలలో 2గ్యారెంటీలు నెరవేర్చారని, మిగిలిన గ్యారెంటీలను సైతం త్వరితగతిన ప్రవేశపెడుతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మండలంలో...

కోరుట్ల రూరల్ : మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావుల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన కేక్‌కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### రాయికల్‌లో...

రాయికల్ : పట్టణంలోని గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ, మండలాధ్యక్షులు మ్యాకల రమేష్, రవీందర్‌రావులు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియాగాంధీయని, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టిందని, అట్టి పథకాన్ని మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్రం మహేందర్‌గౌడ్, ఎద్దండి దివాకర్, కొయ్యాడి మహిపాల్, భూమారెడ్డి, షంశీర్, లక్ష్మీనారాయణ, ప్రభాకర్, రాజశేఖర్, షాకీర్, సాగర్, ఖలీల్, సతీష్, రాంకీ, సాయి, రాకేష్‌కుమార్, భూమయ్య, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ గాంధీభవన్‌లో...

హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన సోనియాగాంధీ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని కేక్‌కట్ చేశారు. తల్లి సోనియాగాంధీ పుట్టిన రోజు పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మీ, చేయూత పథకాలను ప్రారంభిస్తున్నదని వీటిని ప్రజానీకం వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జలపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కాంగ్రెస్ పార్టీ పట్టం





కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పట్టం కడుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్ అన్నారు. పట్టణంలో బస్ డిపోలో బస్సులను అందంగా అలంకరించి స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే రెండు గ్యారెంటీలకు శ్రీకారం చుట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వమని, ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే సోనియమ్మ పుట్టిన సందర్భంగా రెండు గ్యారెంటీలైన మహాలక్ష్మీ పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, చేయూత రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సాయం రూ. 10లక్షలు నేటి నుండి అమలు చేయడం హర్షనీయమన్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తిరుమల వసంత గంగాధర్, పేట భాస్కర్, సదుల వెంకటస్వామిలతో నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రాయికల్‌లో...

రాయికల్ : పట్టణంలోని అంగడిబజార్‌లో కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం ఆధ్వర్యంలో మహాలక్ష్మీ బస్సు ఉచిత పథకం అమలు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మ్యాకల అనురాధ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను నయవంచన చేసిందని, మహిళలకు కనీస ప్రాధాన్యతన ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే ఆరు గ్యారెంటీలలో ఒకటైన మహిళకు ఉచిత బస్సు ప్రయాణ పథం మధ్యాహ్నం నుండి అమలు చేస్తున్నామని, మహిళలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఏ కార్డు అయిన తమ వెంట తీసుకొని తెలంగాణ వ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం చేయవచ్చన్నారు. ఈ పథకం బస్సులో ప్రయాణం చేసే నిరుపేద మహిళలకు చాలా ఉపయోగపడుతుందన్నారు. అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎద్దండి సింధూజ, కటుకం సులోచన, షర్మిళ, కొయ్యాడి సానాజా, లావణ్య, నాయకులు, రమేష్, దివాకర్, మహిపాల్, భూమారెడ్డి, నర్సయ్య, షాకీర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## పాత్రికేయుడు ధర్మపురి మృతి పట్ల సంతాపం

రాయికల్, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు ముంజ ధర్మపురి ఇటీవల మృతి చెందారు. కాగా మండల గోపా శాఖ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించి, ఆయన మృతి పట్ల రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మపురి మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటన్నారు. అనంతరం ఆయన కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బత్తిని నిరంజన్‌గౌడ్, కార్యదర్శి పోతుగంటి సురేష్‌గౌడ్, కోశాధికారి గుగ్గిళ్ల రాముగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నం రమేష్‌గౌడ్, మోసారపు శ్రీధర్, రాజేందర్, సాగర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఅయ్యప్పస్వామి ఆలయ గోశాలకు 120గడ్డి కట్టలు అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయంలో గోమాతలకు 120గడ్డి కట్టలను కథలాపూర్ మండలంలోని తాండ్రియాల గ్రామానికి చెందిన గడీల లక్ష్మణ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో గోశాలకు తనవంతు సహకారంగా గడ్డిని అందించానని, ఈ గడ్డిని అందించేందుకు 22వ వార్డు కౌన్సిలర్ మాడవేని నరేష్, బీజేపీ పట్టణ ఉపాధ్య క్షుడు బింగి వెంకటేష్‌లు ప్రోత్సాహించారన్నారు. అనంతరం ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెన్నవేని అజయ్, శకుంతల మధు యాదవ్, నిఖిల్, ప్రసాద్ గంగాధర్‌త తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ సమాజాన్ని గుర్తించడం హర్షనీయం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం వెంటనే దివ్యాంగ సమాజాన్ని గుర్తించడం అభినందనీయమని కోరుట్ల పట్టణ, మండల దివ్యాంగుల సంఘ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఇచ్చి మాట ప్రకారం రెండవ సంతకం దివ్యాంగురాలైన రజిని ఉద్యోగ నియామక ఫైల్‌పై సంతకం చేయడం హర్షనయమన్నారు. దివ్యాంగురాలుపై ప్రేమ చూపిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దివ్యాంగుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.కోరుట్ల పట్టణ, మండల దివ్యాంగుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

## మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల కేంద్రంలో మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం నుండి రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అధికార పగ్గాలు చేపట్టిన 48 గంటల్లో సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ఉచిత బస్సు ప్రయాణం అమలుచేయడంతో కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ నాయకురాలు మాట్లాడుతూ శనివారం నుండి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఆరు గ్యారంటీలో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని శనివారం నుండి ప్రారంభించడంతో కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకొని హర్షం వెలిబుచ్చారు. మహిళా మణులకు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు మహిళల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన మండల అధ్యక్షురాలు ఎంపిటిసి జమల్ పూరి రాజేశ్వరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు గడ్డం సునీత, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చొక్కాల సౌందర్య హారిక, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు చెలివేరి నారాయణగౌడ్, మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## జీవన్‌రెడ్డి చొరవతో రేచపల్లికి బస్సు

సారంగాపూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామానికి మాజీమంత్రి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చొరవతో ఆర్టీసి బస్సు పునప్రారంభం శనివారం ఉదయం ప్రారంభమైంది. శాసనసభ ఎన్నికలలో ప్రచారంలో బస్సు పునప్రారంభిస్తానని చెప్పినారు. ఆ మాట ప్రకారం బస్సు పున ప్రారంభానికి డిపో మేనేజర్‌తో మాట్లాడి రేచపల్లి గ్రామానికి బస్సు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. నేడు బస్సులో ప్రయాణించనున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో రేచపల్లి గ్రామానికి వస్తే మొదటగా బస్సుతోనే వస్తానని అన్నారు. ఆయన ఇచ్చిన మాట ప్రకారం ఉదయం మొదటి బస్ ట్రిప్‌లో రేచపల్లి గ్రామానికి మాజీ మంత్రి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా సోనియమ్మ జన్మదిన వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో గొల్లపల్లి టౌన్ అధ్యక్షులు నేరెళ్ల మహేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు, సీనియర్ నాయకులు భీమా సంతోష్, అరవింద్‌గౌడ్, సర్పంచ్‌లు చిర్ర గంగాధర్, సరసాని తిరుపతిరెడ్డి, పురంశెట్టి వెంకటేషం, ఎంపిటిసి సభ్యులు లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఒరగంటి తిరుపతి, ఉపసర్పంచ్‌లు కొండ వెంకటేష్‌గౌడ్, శ్రీధర్, రాజేశ్వర్, శివరాజం, వార్డు సభ్యులు గురజాల బుచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యాక్షులు ఓర్సు విజయ్, నక్క విజయ్, సంగెం తిరుపతి, చిర్ర దిలీప్, చెవులమద్ది గంగాధర్, విక్రమ్, వినోద్, నవీన్, రమేష్‌రెడ్డి, కొండ్ర గంగారెడ్డి, పస్తం నారాయణ, తాడూరి సత్యనారాయణ, అజయ్, సురేంధర్, ఉమేష్, మార్కెట్ డైరెక్టర్ సతీష్, దాసరి తిరుపతి, మజ్జు శివయ్య, క్యాస గంగాధర్, లచ్చయ్య, సాన కొమురయ్య, రవి, లాగపతి రెడ్డి, కోట శేఖర్, అను ముల ప్రశాంత్, బాలే తిరుపతి, మ్యాక స్వామి, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో భక్తుల సందడి

ధర్మపురి,ప్రభాతవార్త :



కార్తీక మాసం చివరి శనివారం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో భక్తుల సందడి కనిపించింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గోదావరి స్నానం ఆచరించి లక్ష్మి నరసింహస్వామి దేవాలయంతో పాటు అనుబంధ ఆలయాలను దర్శించుకున్నారు. అలాగే ఆలయ ఆవరణలో గల ఉసిరిక చెట్టు కింద దీపాలను వెలిగించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :



స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జయంతి వేడుకల్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు, నాయకులు స్థానిక నంది విగ్రహం వద్ద కేక్‌కట్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంభించిన సంతోషంలో స్థానిక బస్టాండ్‌లో మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

పెగడపల్లి - ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పెగడపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షులు రాములుగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సోనియా గాంధీ కృషి ఎంతో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, సర్పంచ్ తాటిపర్తి శోభరాణి, నాయకులు ఒరుగల శ్రీనివాస్, కడారి తిరుపతి, సింగసాని స్వామి, పూసాల తిరుపతి, తడగొండ రాజు, గంధ్ర వెంకట్ రావు, చాట్ల విజయ భాస్కర్, చెట్ల కిషన్, కట్ల సత్తయ్య, చాట్ల ప్రశాంత్, కొమురయ్య, బుర్ర శ్రీనివాస్, జలపతి తదితరులు ఉన్నారు.

## మొక్కు చెల్లించుకున్న కాంగ్రెస్ అభిమానులు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఈనెల 3న జరిగిన ఎన్నికల్లో చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యేగా మేడిపల్లి సత్యం భారీ మెజార్టీతో విజయం సాధిస్తే పూడూర్ గ్రామం నుండి కొండగట్టు వరకు పాదయాత్ర చేస్తానని మొక్కు కున్నాడు. నెరవేరడంతో శనివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా పూడూర్ గ్రామం నుండి కొండగట్టు ఆంజనే యస్వామి దేవస్థానం వద్దకు పాదయాత్రగా చేసి, అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. పాదయాత్ర చేసిన వారు ఎగుర్ల మహేష్, పెద్ది సాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రబిసి సెల్ కార్యదర్శి కడారి మల్లేశం తదితరులు ఉన్నారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభం

పెగడపల్లి - ప్రభాతవార్త :

ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఆమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్, సర్పంచ్ తాటిపర్తి శోభరాణి, నాయకులు ఒరుగల శ్రీనివాస్, కడారి తిరుపతి, ఆమిరిశెట్టి మల్లారెడ్డి, సింగసాని స్వామి, పూసాల తిరుపతి, తడగొండ రాజు, గంధ్ర వెంకట్ రావు, చాట్ల విజయ భాస్కర్, చెట్ల కిషన్, కట్ల సత్తయ్య, చాట్ల ప్రశాంత్, కొమురయ్య, బుర్ర శ్రీనివాస్, జలపతి, మహిళలు తదితరులు ఉన్నారు.



# ప్రారంభమైన మహాలక్ష్మి పథకం...మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం

**-సోనియాగాంధీ, రేవంత్ చిత్రపటాలకు పాలాభిషేకం**

మెట్‌పల్లి – ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకంను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు ఎక్స్‌ప్రెస్, ఆర్డీనరి బస్సులలో ఉచిత ప్రయాణంను లాంచనంగా శనివారం ప్రారంభించినట్లు మెట్‌పల్లి బస్‌డిపోలో మేనేజర్ వేదావతి శనివారం తెలిపారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మొత్తంలో మహిళలకు ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు బస్సులలో ఆధార్ కార్డు, ఓటర్‌కార్డు, ప్రభుత్వాధారిత గుర్తింపు కార్డును ఏదైనా చూపించి ప్రయాణిం చవచ్చు నని ఇట్టి అవకాశాన్ని మెట్‌పల్లి పట్టణ, పరిసర ప్రాంత మహిళలు వినియోగిం చుకోవా లని కోరారు.

**ఇబ్రహీంపట్నంలో...**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలలో బాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతగా ఆమలుపరిచిన మహాలక్ష్మి పథకాన్ని ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా శనివారం ఉచిత బస్సు ప్రయాణాన్ని కాంగ్రెస్ మహిళా నాయకురాలు, మహిళా మండలి సభ్యురాలు ప్రారంభించారు. ఈ మేరకు సోనియాగాంధీ పుట్టిన రోజు వేడుకలను కాంగ్రెస్ నాయకులు, తెలంగాణ జన సమితి పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా నాయకురాలు లక్కిడి నర్సక్క, టిజెఎస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్‌రెడ్డి, భాస్కర్, కాశిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కంతి రమేష్, రెబ్బసి మల్లయ్య, నాచుపల్లి రాజ్‌కుమార్, రామరాజు, బైండ్ల శ్రీకాంత్, దీపక్‌రాజ్, దాసరి మోహన్, సొల్లు ముత్యంరెడ్డి, ఎపిఎం శంకర్, వివోఎలు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి టౌన్ – ప్రభాతవార్త :





మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్‌లో సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు కేక్ కట్ చేసి శనివారం పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య సహాయం 10లక్షల సహకారం, రెండు గ్యారెంటీ పథకాలను సిఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన సందర్భంగా ఈరోజు రెండు గంటల నుండి అమలవుతున్న సందర్భంగా బస్టాండ్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణ మహిళా నాయకురాలు సోనియాగాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిల చిత్రపటాలతో కూడిన ప్లెక్సీకి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు పాలాభిషేకం నిర్వహించారు. ఆనంతరం పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, కౌన్సిలర్ యామ రాజయ్య, ఎర్రోల్ల హన్మండ్లు యాదవ్, పూదరి నర్సాగౌడ్, జెట్టి లక్ష్మణ్, ఇట్టెడి ప్రతాప్‌రెడ్డి, రాంప్రసాద్, దుర్గం శేఖర్, లక్ష్మినారాయణ, బొడ్ల ఆనంద్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంలో...**

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండలంలోని డబ్బా గ్రామంలో శనివారం తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొడిమ్యాల దీపక్‌రాజ్, బైండ్ల శ్రీకాంత్, నల్లూరి సాగర్, దాసరి మోహన్, సొల్లు ముత్యం, కనుక దినేష్, బుడుత సుదర్శన్, బాస సాయన్న, జాన శంకర్, కంతం ప్రభుదాస్, ఒల్లాడపు దేవన్న, డా.శ్రీధర్, దుద్దుల లింగన్న, పుప్పాల గజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా అయ్యప్ప ఆరట్టు మహోత్సవం

**-రథంలో ఊరేగిన అయ్యప్ప స్వామి**

**-చెన్నకేశవ నాథ స్వామి కోనేరులో అయ్యప్పకు జలాభిషేకాలు**

**-అలరించిన అయ్యప్ప స్వాముల వేటతల్లి ఆట**

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :



కేరళ రాష్ట్రంలోని శబరిమలలో జరిగే అయ్యప్ప ఆరట్టు మహోత్సవం పట్టణంలో శనివారం పట్టణంలో వైభవంగా జరిగింది. శనివారం ఆలయ గురుస్వామి మంత్రి అంజయ్య, దొమ్మటి ప్రవీణ్‌లు అయ్యప్ప స్వామి వారి ఉత్సవ విగ్రహాలను దివ్య పదునెట్టంబడి నుండి తీసుకవచ్చి స్వామి వారి ఉత్సవ రథంలో అయ్యప్ప భక్తులతో కలిసి ఊరేగింపు నిర్వహించారు. స్వాములు భజన కీర్తనలు, శరణు గోషతో వెళ్ళి పలు కూడళ్ళల్లో వేటతల్లి ఆటను ఆడుతూ అతిపూరతన ఆలయమైన చెన్నకేశవనాథ ఆలయం ముందు గల కోనేరులో అర్చకులు, గురుస్వాములు అయ్యప్ప స్వామి వారికి జలాభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామి ఆలయంలో స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల సుజిత్‌రావు, గురుస్వాములు గంగుల వివేక్, ఆలయ కమిటి చైర్మెన్ కోట బుచ్చిగంగాధర్, చింతల నారాయణ, ఎలిగేటి రమేష్, అంకతి భరత్, చిలమంతుల శివకుమార్, చింత లవకుమార్, బాసెట్టి హరీష్, తదితరులు పాల్గొన్నారు.

## క్లీన్ టాయిలెట్ క్యాంపియన్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

స్వచ్ఛ భారత్‌లో భాగంగా డిసెంబర్ 5నుండి 25వరకు క్లీన్ టాయిలెట్స్ క్యాంపియన్ దుర్గా భవాని మహిళ పొందుపు సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పబ్లిక్ టాయిలెట్స్ వద్దకు చేరుకొని పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి, అందమైన ముగ్గులతో అలంకరించారు. అనంతరం పబ్లిక్ టాయిలెట్స్‌లో సేవలందిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మహిళ సం ఘం సభ్యులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## తెలంగాణ ప్రధాత తల్లి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త :



సోనియా గాంధీ జన్మదిన వేడుకలు, ఈ మేరకు శనివారం రోజున జూల పల్లి మండలంలోని కుమ్మరికుంట గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్తలు సోనియాగాంధీ 77 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనం తరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఈర్లస్వామి, ఓరగంట రవీందర్‌రావు, తీల శ్రీకాంత్‌గౌడ్, దారవేణి మహేందర్ యాదవ్, పొన్నం రమేష్‌గౌడ్, చొప్పదండి నరేష్, దొడ్ల వెంకటేష్, తమ్మనవేణి భూమయ్య, సాగంటి రవి, ఈర్ల రాజయ్య, నాగవేల్లి అనిల్, కోటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు

జూలపల్లి, ప్రభాతవార్త :




జూలపల్లి మండల కేంద్రంలో శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొజ్జ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రధాత తెలంగాణ తల్లి సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గండు సంజీవ, జూలపల్లి సర్పంచ్ దారబోయిన నర్సింహా యాదవ్, గొట్టె ముక్కుల రవీందర్‌రెడ్డి, పొట్యాల శంకరయ్య, లోక జలపతి రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి స్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోట్ల వెంకటేష్, రైతు సమన్వయ సంఘం మండల అధ్యక్షులు సిరికొండ కొమురయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ మహ్మద్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్, మాజీ యూత్ ప్రధాన కార్యదర్శి కోరెపు సంపత్, కందుకూరి అంజయ్య, అమరగాని సాయి, బీసీ సెల్ మాజీ అధ్యక్షులు పెసర స్వామి, గౌస్ పాషా, ఈర్ల స్వామి, శ్రీకాంత్, కొమ్మ పోచాలు, చొప్పదండి నరేష్, ఎదుల్లా కనకయ్య, మహంకాళి అంజయ్య, పోరండ్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ అర్బన్ మండలం అనుపురం స్టేజీ వద్ద శనివారం గుర్తు తెలియని వాహనం ఢీకొని రుద్రవరం గ్రామానికి చెందిన పాముల పరుశ రాం (52) అక్కడికక్కడే మృతి చెందాడు. వేములవాడలో పనులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు ఆధారంగా సిసి కెమరాల ఆధారంగా వాహనాన్ని గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.

# కార్మికుల హక్కుల కృషి చేసే ఎఐటియుసిని గెలిపించండి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కార్మికుల హక్కుల కృషి చేసే ఎఐటియుసిని ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో గెలిపించాలని ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ కోరారు. సింగరేణి ఆర్జీ 2 బ్రాంచి కార్యదర్శి జిగురు రవీందర్ అధ్యక్షతన ఓసిపి 3 కృషి భవన్‌లో గేట్ మీటింగ్ శనివారం జరిగింది. ఈ మీటింగ్‌లో కార్మిక సమస్యల పరిష్కారంలో ఎఐటియుసి కృషిని గుర్తించి యువ కార్మికులు 50 మంది ఉద్యోగులు చేరగా, యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ వారికి యూనియన్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తమైన్స్ రావాల్సిన ఆవశ్యకత సింగరేణిలో ఉందని, కార్మికులకు సొంత ఇంటి పథకం కింద 200 గజాల భూమి, 20లక్షల వడ్డీ లేని రుణం, పెర్క్స్‌పై ఇన్‌కం ట్యాక్స్ రిఫండ్, ప్రమోషన్స్, ఇన్సెంటివ్ స్కీంలలో మార్పు చేయిస్తామని, రాజకీయ జోక్యాన్ని నివారిస్తామని, ఈ సారి ఎఐటియుసిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు ఎల్.ప్రకాష్, కె.రాజారత్నం, ఎజ్జ రాజయ్య, ఇమ్రాన్ పాషా, మహేందర్, జి.రమేష్‌బాబు, సిహెచ్.కిషోర్, ఎ.కిషన్, శ్రీనివాస్, మల్లారెడ్డి, ఇంతియాజ్ పాషా, పడాల ఉదయ్ కుమార్, ఎస్‌కె.జమీర్ అహ్మద్, సుధాకర్, ఆంజనేయులు, రాజలింగు, రావుల రామ్ ప్రసాద్, పిట్టల రామస్వామి తదితరులున్నారు.

# మహాలక్ష్మి ఫ్రీ బస్ ట్రావెలింగ్ స్కీం బంపర్ సక్సెస్

**- యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ళ సతీష్ రెడ్డి**



మల్యాల, ప్రభాత వార్త:

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ స్కీంలలో ఒకటైన మహాలక్ష్మి ఫ్రీ బస్ ట్రావెలింగ్ స్కీంను శనివారం ప్రారంభించడంతో మహిళల నుండి బ్రహ్మాండమైన ఆదరణ లభిస్తుందని, ఈ స్కీం వల్ల మహిళ లోకం సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తుందని మల్యాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ళ సతీష్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.... మహిళల కల సాకారం నేరవేరిందని, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. శనివారం అసెంబ్లీలో చొప్పదండి నియోజకవర్గం నుండి ఎన్నికైన డైనమిక్ నాయకుడు, ఎమ్మెల్యేగా మేడిపల్లి సత్యం ప్రమాణ స్వీకారం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

**నేడు కొండగట్టుకు ఎమ్మెల్యే సత్యం రాక**

ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొదటిసారిగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి దర్శనానికి రానున్నట్లు, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## దశాబ్దాల కల సాకారం చేసిన అమృతమూర్తి సోనియా గాంధీ

ముత్తారం, ప్రభాతవార్త.



దశాబ్దాల తెలంగాణ కలను సాకారం చేసిన అమృత మూర్తి తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ అని మైదంబండ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బూడిద శ్రీనివాస్ అన్నారు. సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు బియ్యాని మహేందర్, పందుల భాస్కర్, రేకుంట్ల రాజు, బియ్యాని రాజబాబు, ఎర్రం సంతోష్, బియ్యాని రాజేందర్, కలవేన కుమార్, ఎర్రం మొగిలి, కొత్త రమేష్, ఎర్రం సురేష్, దార శంకర్, గసిగంటి ప్రవీణ్, కండె శేకర్, ఎర్రం రమేష్, ఎర్రం నర్సయ్య, పుట్ట వంశీ, ఎర్రం రమేష్, పందుల మహేందర్, మచ్చ సుధాకర్, ఎర్రం రవి, కండె సది, ఓదెలు, మహిళలున్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

ముత్తారం, ప్రభాతవార్త.

కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ముత్తారం మండల కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణిలు కాంగ్రెస్ పార్టీ ఈ రోజు ఆరు గ్యారెంటీలలో భాగంగా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని పురస్కరించుకొని, ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళలచే కేక్ కట్ చేయించి పంచారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుందని ఈ సందర్భంగా వారన్నారు. కార్యక్రమంలో ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఎజిఎం జయప్రకాష్ అన్నారు. సుల్తానాబాద్‌లోని నీరుకుల్ల రోడ్డులో నాబార్డ్ వారి సహకారంతో స్పందన సేవా సొసైటీ వారి ఆధ్వర్యంలో మహిళలకు మగ్గం వర్క్స్ ఉచిత శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నాబార్డ్ ఎజిఎం జయప్రకాష్ హాజరై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, ఉపాధి అవకాశాల కోసం ఎదురు చూడకుండా ఆర్థికంగా ఎదగడానికి ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయని సూచించారు. శిక్షణ సమయంలో మధ్యాహ్న భోజనం, శిక్షణానంతరం సర్టిఫికేట్లు అందజేయబడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ గౌతమీ, రమ, దివ్య, క్రిష్ణవేణి, సంధ్య, ఇతర మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని రామగుండం కార్పొరేషన్ 15వ డివిజన్ కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్ అన్నారు. సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆకాంక్షను తీర్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అని అన్నారు. జన్మదినం సందర్భంగా నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం నేడు ప్రారంభించడం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, అదేవిధంగా ఆరోగ్య శ్రీ పథకం ఐదు లక్షల నుంచి 10లక్షలకు పెంచడం ద్వారా 6 గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను పూర్తి చేయడం కాంగ్రెస్ ఘనత అని, ఈ రెండు పథకాలు కూడా సోనియా గాంధీ జన్మదినం పురస్కరించుకొని ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు.



# రాజన్న సిరిసిల్ల వార్త



## కాంగ్రెస్ ఫ్లెక్సీలు చించివేత

**- పోలీసులకు ఫిర్యాదు చేసిన నాయకులు**

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 09, ప్రభాతవార్త ః



సిరిసిల్లలో కాంగ్రెస్ ఫ్లెక్సీలను చించివేసిన ఘటన కలకలం రేపింది. సోనియా గాందీ జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్థానిక గాందీ చౌక్‌లో పెద్ద ఎత్తున ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం చూసేసరికి కాంగ్రెస్ ఫ్లెక్సీలు చించివేయడం కనిపించడంతో పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లెక్సీలను చించివేయడంపై ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సీనియర్ నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, మ్యాన ప్రసాద్, వైద్య శివప్రసాద్, తిరుపతి రెడ్డిలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పార్టీ ఫ్లెక్సీలు చింపిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను వారు కోరారు. జన్మదిన ఫ్లెక్సీలతో పాటు హోర్డింగ్ ఫ్లెక్సీనీ చింపివేశారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడకలు

రుదర్రంగి ప్రభాతవార్త:



రుద్రంగి మండల కేంద్రంలో శనివారం సోనియా గాంధీ జన్మదిన వేడకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ అడుగు జాడల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణాన్ని ప్రజలు తీర్చుకున్నారని తెలిపారు. ఈ కార్యకమ్రంలో కాంగ్రెస్ నాయకులు చెలుకల తిరుపతి, తూం జలపతి, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, గండి నారాయాణ, మాడిశెట్టి అభిలాష్, సూర యాదయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు

# మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి**

**రెండు పథకాల అమలుపై హర్షం-పట్టణంలో సంబరాలు**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలలో,మహాలక్ష్మి,చేయూత పథకాలు అమలు చేయడంతో మహిళల మోములో చిరునవ్వు వికసించిందని,పథకాల అమలుతో తెలంగాణ ప్రభుత్వం మహిళా పక్షపాతిగా స్థానం సంపాదించవచ్చని జిల్లా,మహిళా,కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిందని,గ్యారంటీలకు ప్రజల్లో విశేషా స్పందన వచ్చిందన్నారు.ప్రజా స్పందనతో,ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం జరిగిందన్నారు.సిఎంగా రేవంత్ నాయకత్వంలో ప్రభుత్వం పాలనా పగ్గాలు చెప్పటి మరుసటి రోజే ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలను అమలు చేసిందన్నారు.ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణంకు మహిళలు,ట్రాన్స్ జెండర్స్‌ల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు.ప్రజలు సంతోషంతో ఉన్నారని,తొలి ప్రయత్నం తోనే మహిళలు ప్రభుత్వంను ఆదరించడం ఆశీర్వదించడం శుభపరిమాణం అన్నారు.భవిష్యత్‌లో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజానీకం అపోహలకు గురి కావద్దని అబద్దాలను,అసత్య ప్రచారాలను,ప్రభుత్వంపై బురదజల్లె ప్రయత్నంను తిప్పికొట్టి ప్రజా ప్రభుత్వంను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ బాధ్యులు తాటిపర్తి శోభారాణి,అల్లాల సరితరమేష్‌రావు,పిప్పరి అనిత శ్రీనివాస్,చిట్ల లతఅంజన్న,తోపారపు లావణ్యరజనీకాంత్,నాగిరెడ్డి రజిత,సాగరిక,తాటిపర్తి వినూత్న రెడ్డి,తదితరులున్నారు.

## ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన మేడిపల్లి సత్యం



**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి శాసన సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడిపల్లి సత్యం శనివారం అసెంబ్లిలో ప్రమాణ స్వీకారం చేశారు. గత శాసనసభ ఎన్నికల్లో చొప్పదండి నియోజకవర్గ ప్రజలు బారీ మెజార్టీతో మేడిపల్లి సత్యంను ఎన్నుకున్నారు. గత రెండు పర్యాయాలు ఓటమి చవిచూసిన ఆయన మూడవసారి శాసనసభ్యునిగా బారీ మెజార్టీతో గెలిపొందారు. ఈ నేపథ్యంలో హైద్రాబాద్‌లో శాసనసభ్యునిగా అసెంబ్లిలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చొప్పదండి ప్రజలకు 24 గంటలు సేవలను అందించేందుకు అందుబాటులో ఉంటానని తెలిపారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అన్ని శాఖల మంత్రులకు తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## షుగర్ ఫ్యాక్టరీల పున:ప్రారంభంపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు



**మల్లాపూర్ - ప్రభాతవార్త :** రాష్టంలో మూతపడిన నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పున:ప్రారంభించేందుకు ఆధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నట్లు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి మూతపడిన నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పున:ప్రారంభించే విషయం గురించి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తీసుకెళ్ళగా...స్పందించిన సిఎం రేవంత్‌రెడ్డి ఫ్యాక్టరీల పున:ప్రారంభానికి ఐఎఎస్ నేతృత్వంలో కమిటి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారాని పేర్కొన్నారు. మూతపడిన నిజాం షుగర్ ఫ్యాక్టరీలను పున:ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్న సిఎం రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ప్రజల, రైతుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన ఆది శ్రీనివాస్



**వేములవాడ, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రానికి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వేములవాడ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆది శ్రీనివాస్ శనివారం అసెంబ్లీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ నియోజక వర్గ ప్రజలందరికీ నిరంతరం అందుబాటులో ఉంటూ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలందరితో మమేకమై అభివృద్ధికి పాటు పడుతానని అన్నారు. తన గెలుపుకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం ప్రజలకే అంకితమని తెలిపారు. ఎల్ల వేళలా నియోజక వర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వేములవాడ నియోజక వర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని అన్నారు.

# సింగరేణి కార్మికుని గెటప్‌లో అసెంబ్లీలోకి ప్రవేశించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

**- చిరకాల వాంఛ నెరవేరింది రాజ్‌ఠాకూర్ కుటుంబ సభ్యుల ఆనందం**

**- ప్రజల సేవే పరమావధిగా ప్రజల మధ్యనే ఉంటా**

**- అసెంబ్లీ ఆవరణలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ప్రకటన**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికుని గెటప్‌లో (వేషాధారణలో) రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కుటుంబ సభ్యులతో కలిసి రాష్ట్ర శాసన సభ ప్రాంగణంలో ప్రవేశించారు. శనివారం ఉదయం ఆయన హైదరాబాద్‌లోని తన నివాసం నుంచి శాసన సభకు కుటుంబ సభ్యులతో కలిసి బయలు దేరారు. ఒక ఎమ్మెల్యే వేషాధారణ సామాన్య సింగరేణి కార్మికుని గెటప్‌లో ఆయన అసెంబ్లీకి రావడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఆరు ఫీట్ల ఎత్తులో అందంగా ఉన్న రాజు ఒక సినిమా యాక్టర్ లెవల్‌లో ఒక సెలబ్రెటీగా వస్తాడనుకున్న ఆయన మిత్రుల అంచనాలు తారుమారు అయ్యాయి. గత ఇరవై ఐదు సంవత్సరాల కాలంగా ఎమ్మెల్యే కావాలని కోరుకుంటున్నారు. రెండు పర్యాయాలు పోటీ చేసి ఓటమి కూడా చెందారు. మొక్కవోని ధైర్యంతో మూడవసారి రంగంలోకి దిగి ప్రజల మధ్యనే గత రెండేళ్లుగా ప్రతి రోజు కరాఇ్మకుల కష్ట నష్టాలు, వారి జీవితాలను అధ్యయనం చేశారు. కార్మికుల అభిమానం పొందిన మక్కాన్‌సింగ్ కసికసిగా ఓట్లు పొంది 56,742 మెజారిటీతో రామగుండంలో నూతన చరిత్ర సృష్టించారు. కార్మికులే సర్వస్వం అనుకొని వారి మధ్యనే ఉంటూ జీవితాంతం వారికి సేవ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అందుకే అసెంబ్లీలోకి ప్రవేశం సింగరేణి కార్మికుని వేషాధారణతో మొట్టమొదటి సారిగా అసెంబ్లీలోకి ప్రవేశించి అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశారు. హైదరాబాద్‌లోని అసెంబ్లీలో శనివారం జరిగిన ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారంలో రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యేగా మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సింగరేణి కార్మికునిగా దుస్తులు ధరించి, తలకు హెల్మెట్, తట్ట చెమ్మస్‌తో అసెంబ్లీలోకి అడుగు పెట్టి ప్రమాణ స్వీకారం చేశారు. అంతకు ముందు అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాటడుతూ సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని, వారికి రక్షణగా ఉంటానని అన్నారు. రామగుండం



నియోజక వర్గ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లోనే రెండు హామీలను అమలు చేశామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు ఆరోగ్య శ్రీ 10లక్షల వరకు ఉచిత వైద్యం చేసుకునే అవకాశం కల్పించామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన భార్య మనాలీ ఠాకూర్, కూతురు మానస, కుమారుడు ఉన్నారు.

## ఎబివిపి రాష్ట్ర కార్య సమితి సభ్యుడుగా

# రాపాక సాయి రెండవసారి ఎన్నిక

**రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జిల్లాకు చెందిన నందు, మనోహర్, సునీల్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంస్థ అయిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఎబివిపి) 69వ జాతీయ మహాసభలను దేశ రాజధాని అయిన ఢిల్లీలో నిర్వహించారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కమిటీలో జగిత్యాల జిల్లా వాసులకు సముచితస్థానం దక్కింది. తెలంగాణ రాష్ట్ర కార్య సమితి సభ్యుడిగా రాపాక సాయి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జిల్లా నుండి మనువాద నందు, నేరేటి మనోహర్,మదవేణి సునీల్‌లను ఎబివిపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డా.జానారెడ్డి నియమించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాల జిల్లాలో అనేక విద్యారంగ సంస్థల మీద అలుపెరగని పోరాటం చేస్తామని అలాగే విద్యార్థికి ఎలాంటి సమస్య వచ్చిన ముందుండి సమస్య సాధనకై శ్రమిస్తానని వారు వెల్లడించారు. మాకు ఈ బాధ్యతలను అప్పజెప్పినందుకు రాష్ట్ర శాఖకు పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా ఇంటర్ విద్య అభ్యసిస్తున్న రోజుల నుండి విద్యార్థి పరిషత్ సామాన్య కార్యకర్తగా ఎన్నో ఉద్యమాలు చేస్తున్నప్పుడు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం,పోలీస్ వ్యవస్థ మా ఉద్యమాలను అణిచివేసే విధంగా ప్రశ్నించే గొంతుకలుగా మా విధానాలను వినిపిస్తే అణిచివేయ దానికి అనేక అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేసిన ఏనాడు కూడా వెనకకు తగ్గకుండా పనిచేశామన్నారు. రాష్ట్రశాఖ మా మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెడుతూ ఇకముందు కూడా అనేక ఉద్యమాలు చేసి ఈ జాతీయ పునర్నిర్మాణం కోసం పనిచేస్తున్న ఎబివిపిలో మా వంతు పాత్ర పోషిస్తామని వారు పేర్కొన్నారు.

# ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం

**- లాంఛనంగా మహాలక్ష్మి పథకం ప్రారంభించిన ఒడితల ప్రణవ్**

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళల సాధికారతకు పెద్దపీట వెయ్యాలని, ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చిన మహాలక్ష్మి పథకాన్ని ఇచ్చిన మాటకు కట్టుబడి శనివారం హుజురాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు, ఆర్టిసీ డిపో మేనేజర్ అర్పిత, ఎక్సైజ్ సిఐ దుర్గాభవానిల చేతుల మీదుగా మధ్యాహ్నం మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని మహిళల కోసం ప్రారంభించారు. అనంతరం ఆర్టీసీ బస్సులో మహిళలు పెద్ద సంఖ్యలో ఎక్కి సీట్లలో కూర్చున వారితో ప్రణవ్‌బాబు వారి మనోభావాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు తమ ఆనందాన్ని మాటల్లో చెప్పలేమని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్‌బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందంటే ఖచ్చితంగా అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈరోజు ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాష్ట్రవ్యాప్తంగా మహాలక్ష్మి పథకం కింద ఆర్టిసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని అమలు చేసిందని ప్రణవ్‌బాబు పేర్కొన్నారు. ఆర్టిసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రణవ్‌బాబు



అన్నారు. పేద, మధ్య తరగతి, తెల్ల రేషన్ కార్డులు కల్గిన కుటుంబాలకు ఆరోగ్యశ్రీ పథకం కింద 10 లక్షల రూపాయల మేర వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం చేయాలన్న కోణాలలో కొత్త ప్రభుత్వం నిపుణుల సూచనలు తీసుకుని, అడుగులు ముందుకు వేస్తుందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేయుతనిస్తుందని ఆ దిశగానే ఆలోచనలు చేస్తున్నామని ప్రణవ్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు ఆలేటి సుశీల, పలు మండలాల అధ్యక్షులు, కొల్లూరి కిరణ్, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, శ్యాంసుందర్‌రావు, చరణ్, మహిళా అధ్యక్షురాళ్లు ఏముల పుష్పలత, పూదరి రేణుక, రజిత, సొల్లుబాబు, సాహెబ్ హుస్సేన్, రాహుల్‌లతో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత దిశగా ఉచిత బస్సు ప్రయాణం






- ఆర్టీసీ బస్సులో జీరో చార్జీ టికెట్‌తో ప్రయాణించిన కలెక్టర్
- హెవి డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన థర్డ్ జండర్లకు ఆర్టీసీ డ్రైవర్లుగా నియామకం చేస్తాం
- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితిని పెంచే కార్యక్రమాలను ప్రారంభించిన కలెక్టర్
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ప్రభాతవార్త:** మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు, మహిళా సాధికారతను సాధించే దిశగా ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం ఉంటుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో మహాలక్ష్మి పథకం ద్వారా టీఎస్ ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని, ఆరోగ్యశ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచే కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. కార్యక్రమంలో మొదటగా రాజీవ్ ఆరోగ్యశ్రీ సాయం 10 లక్షల పోస్టర్‌ను అధికారులతో కలిసి ఆవిష్కరించి అనంతరం తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని బస్సు ముందు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వయస్సుతో సంబంధం లేకుండా బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో రాష్ట్ర సరిహద్దు వరకు ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఫోటో గుర్తింపు కార్డు ఆధారంగా జీరో చార్జీ టికెట్ అందించడం జరుగుతుందని, ఇది మహిళా సాధికారతకు దోహదపడడంతో పాటు ఆర్టీసీ బస్సులో ప్రయాణం వల్ల మహిళలకు రక్షణ ఉంటుందని అన్నారు. ప్రతి మహిళా ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలని సూచించారు. అనంతరం బస్సులో పిల్లలు, మహిళలు, థర్డ్ జెండర్‌లతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రి నుండి కోర్టు చౌరస్తా, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, గీతాభవన్ మీదుగా బస్‌స్టాండ్ వరకు కలెక్టర్ ప్రయాణం చేశారు. ప్రయాణ సమయంలో కలెక్టర్‌తో పాటు ప్రయాణిస్తున్న మహిళా ఉద్యోగులు, విద్యార్థులకు, థర్డ్ జండర్లకు జీరో చార్జీ టికెట్‌ను కరీంనగర్ జిల్లాలో నియమించే దిశగా, ఇప్పటికే హెవి డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన థర్డ్ జెండర్‌లను ఆర్టీసీ డ్రైవర్లుగా నియమిస్తామని, ఆర్టీసీ డ్రైవింగ్ వృత్తిపై ఆసక్తి ఉన్న వారికి శిక్షణ కూడా ఇప్పిస్తామని, అందుకు అయ్యే ఖర్చును కూడా భరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఎసిపి మాధవి, జిల్లా వైద్యాధికారి కె.లలితాదేవి, డిడబ్ల్యూఒ సరస్వతి, డిసిహెచ్ఎస్ డాక్టర్ కృష్ణప్రసాద్, ఆర్టీసీ 1 డిపో డిఎం ఎల్.మల్లేశం, డిపో 2 డిఎం వి.మల్లయ్య వైద్యులు, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రజనీ కృష్ణ, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త



## మద్దతు ధర మాటేమిటి?

### - అంబటిరెడ్డి జోజిరెడ్డి



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ధాన్యం మద్దతు ధర విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలప్పుడు తెలంగాణ ఓటర్లను ఆకట్టుకునేందుకు ఎంఎస్పి పెంచుతామని ప్రకటించిన బీజేపీ నాయకులు తెలంగాణ రైతాంగాన్ని ఆదుకునేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఉందని, మద్దతు ధరను నిర్ణయించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నందున ధాన్యం మద్దతు ధరను పెంచాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఎంఎస్పి రూ.3100కు పెంచుతామని బీజేపీ నాయకులు ప్రకటించిన నేపథ్యంలో వెంటనే పెంచాల్సిన అవసరం ఉందని, రాష్ట్రంలో అధికారంలోకి రాలేదన్న అక్కసుతో మద్దతు ధర పెంచకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడవద్దని కోరారు. రైతాంగం పడుతున్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మద్దతు ధరను పెంచాల్సిన అవసరం ఉందని, అలాగే రైతాంగంపై మమకారం చేతల్లో చూపించేందుకు కేంద్రం చొరవ తీసుకోవాలని కోరారు. ప్రధానంగా లేవీ బియ్యం సేకరణకు మాత్రమే పరిమితం అవుతున్న ఎఫ్సీఐ రైతుల నుండి నేరుగా ధాన్యం కొనుగోలు చేసినట్లయితే తరుగుతో పాటు ఇతరాత్ర కారణాలను బూచిగా చూపిస్తూ రైతాంగానికి నష్టం చేకూర్చుతున్నారు. ఎఫ్సీఐ నేరుగా రంగంలోకి దిగి ధాన్యం కొనుగోలు చేసినట్లయితే రైతాంగానికి అన్ని విధాలా లాభం చేకూరుతుందని, అలాగే పత్తికి కూడా మద్దతు ధర పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకుని పత్తికి మద్దతు ధర పెంచినట్లయితే రైతాంగానికి అన్ని విధాల లాభం చేకూరుతుందని, వెంటనే ప్రభుత్వం కింటాలు పత్తికి రూ.10వేల చొప్పున ధర చెల్లించాలని డిమాండ్ చేశారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా పేరంట్స్‌కి మస్త్



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా పేరంట్స్‌కి మస్త్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లలకు మంచి గుణాలతో పాటు ఉత్తమంగా ఎదిగే లక్షణాలను తెలియపర్చాల్సిన అవసరం ఎంతగానో ఉందని, పిల్లలను సన్మార్గంలో పయనించే విధంగా ప్రోత్సాహం అందించాలని అన్నారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రదర్శించిన నృత్యాలు, ఆలపించిన పలు గేయాలు, వరించిన పద్యాలు చాలా అలరింపచేశాయి. సుమారు 250 మంది తల్లిదండ్రులు వివిధ సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి ఆహ్లాదకరమైన వాతావర్ణాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏక్ మినెట్, క్యారమ్స్, మ్యూజికల్ చేర్, జానపదనృత్యాలు, ఎక్సినట్, తదితర కార్యక్రమాలు చాలా అలరించాయి. సుమారు 200పైగా తల్లిదండ్రులు పాల్గొని, వారి పిల్లలతో కలిసి పలు పోటీలలో పాల్గొని పట్ల ప్రేమ వాత్సల్యాన్ని చూపించి ఆనందాన్ని పెంపొందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అచీవర్స్ పాఠశాల విద్యార్థుల డీర్ పార్క్ సందర్శన

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ కోతిరాంపూర్‌లోని అచీవర్స్ పాఠశాల విద్యార్థులు శనివారం నగరంలోని డీర్ పార్కును సందర్శించారు. విద్యార్థులు పాఠ్యాంశంలో భాగంగా ఈ యొక్క క్షేత్ర సందర్శన చేయడం జరిగిందని పాఠశాల డైరెక్టర్ సిహెచ్.వెంకటేశ్వర్లు తెలియజేశారు. విద్యార్థులు క్షేత్రస్థాయిలో సందర్శించడం వలన ప్రత్యక్షంగా వారు పాఠ్యాంశంలోని విషయాలను అర్థం చేసుకోవడానికి వీలుంటుందని ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్.పల్లవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



### భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

# స్వెటర్స్ పంపిణీ



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** చలి తీవ్రంగా ఉండడంతో కరీంనగర్‌లోని రెడ్డి ఫంక్షన్ హాల్ దగ్గర పూరి గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలు చలికి చాలా ఇబ్బంది పడుతున్నారు. పిల్లలు చలికి బాగా ఇబ్బంది పడుతున్నారని, వారికి చలి పెట్టకుండా రక్షణ కోసం స్వెటర్స్ పంపిణీ చేయడం జరిగిందని భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు అక్కినపల్లి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా కొన్ని ప్రదేశాల్లో తుఫాను సందర్భంగా చలి తీవ్ర స్థాయిలో ఉందని, పూరి గుడిసెల్లో నివసిస్తున్న పిల్లలకు పడుకోవడం, మరి స్కూలుకు వెళ్లడం ఇబ్బంది పడుతున్నారని తెలియగానే వారికి స్వెటర్లు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్యాల వేణుగోపాల్, సిరిపురం మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన డా.కల్వకుంట్ల సంజయ్



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఇటీవల భారీ మెజార్టీతో గెలుపొందిన పట్టణానికి చెందిన బిఆర్ఎస్ అభ్యర్థి డా.కల్వకుంట్ల సంజయ్ శనివారం హైదరాబాద్‌లో అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. ప్రోటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఓవైసీ డా.కల్వకుంట్ల సంజయ్‌తో ప్రమాణ స్వీకారం చేయించగా...సభా నియమాలు పాటిస్తానని, సాంప్రదాయాలను గౌరవిస్తానని దైవసాక్షిగా డా.కల్వకుంట్ల సంజయ్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. కాగా ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన డా.కల్వకుంట్ల సంజయ్‌కు పలువురు ఎమ్మెల్యేలు, కోరుట్ల నియోజకర్గ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పొన్నం గెలుపుతో గుండు గీయించుకున్న అభిమానం

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు పైడిపెల్లి అంజయ్య అను పొన్నం ప్రభాకర్ వీరాభిమాని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, హుస్నాబాద్ ఎమ్మెల్యేగా పొన్నం ప్రభాకర్ గెలిస్తే తన ఇష్ట దైవం శ్రీవేంకటేశ్వర స్వామి వారికి తల నీలాలు అర్పిస్తానని మొక్కుకున్న మొక్కును శనివారం రోజు తీర్చుకున్నాడు. ఈ సందర్భంగా గుండు గీయించుకొని తన అభిమానాన్ని చాటుకొన్నాడు. అంజయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వ పరిపాలనలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నామని, సంక్షేమ ఫలాలు అర్హులకు అందకుండా పార్టీ నాయకులే ఇష్టారాజ్యంగా పొందారని, ఈ పరిపాలనపై విరక్తి కలిగిందని అందుకే ఇందిరమ్మ, సోనియమ్మ, రేవంతన్న రాజ్యం రావాలని దేవుడికి ప్రతి రోజు ప్రత్యేక పూజలు చేశానని, ఆ పూజల ఫలితమే నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని అంజయ్య ప్రభాతవార్తతో అన్నాడు. అంజయ్య చూపిన అభిమానాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి అభినందించి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శాల్వాతో అంజయ్యను ఘనంగా సన్మానించారు.



# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు..

### జన్మదిన కేక్ కట్ చేసిన ఒడితల ప్రణవ్‌బాబు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో శనివారం ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. హుజురాబాద్ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేసిన అతి పెద్ద కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసారు. జమ్మికుంట గాంధీచౌక్‌లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తుమ్మేటి సమ్మిరెడ్డి, కసుబోజుల వెంకటేశ్వర్లు, మొలుగూరి సదయ్యల ఆద్వర్యంలో కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు జరిపారు.

హుజురాబాద్‌లో ఈ సంధర్బంగా కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్‌బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సౌనియాగాంధీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు అధికారాన్ని బహుమతిగా ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో సోనియమ్మ జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉండడం, సోనియమ్మ తల్లి తెలంగాణలో జరుగుతున్న పరిస్థితులను పరిగణలో తీసుకుని, 4కోట్ల తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించి, తన పార్టీకి ఎన్ని అడ్డంకులు వచ్చిన పర్వలేదు అని భావించి, ఎన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించిన ఆ తల్లి సహకారంతో పార్లమెంట్‌లో ముజ్వాని ఓటుతో బిల్లును నెగ్గించి, తెలంగాణ ఇచ్చిన మహానీయురాలని ప్రణవ్‌బాబు కొనియాడారు.

అటు కేంద్రంలోను రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, దేశ ప్రజలకు, ఇటు రాష్ట్ర ప్రజలకు ప్రజాస్వామ్య సుపరిపాలన అందుతుందని, ప్రణవ్‌బాబు అన్నారు. సౌనియాగాంధీకి ఏమి ఇచ్చిన తెలంగాణ ప్రజలం ఆ తల్లి రుణం తీర్చుకోలేమని అన్నారు. జన్మదినం సందర్భంగా హుజురాబాద్, జమ్మికుంట, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేకులు కట్ చేసి, మిఠాయిలు పంచారు. జమ్మికుంటలోని స్పందన ఆనాథ ఆశ్రమంలో గూడేపు సారంగపాణి ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ చేసారు. పట్టణంలోని శివాలయంలో కాంగ్రెస్ నేతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు కొల్లూరి కిరణ్, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, కర్ర భగవాన్‌రెడ్డి, సాహెబ్ హుస్సేన్, శ్యాంసుందర్‌రెడ్డి, పుష్పలత, రేణుక, బాల్సాని రవీందర్, తౌటం రవీందర్, సుంకరి రమేష్, పొనగంటి మల్లయ్య, సలీంపాషా, నాగేందర్, నాగరాజు, రవీందర్‌లతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## హుజూరాబాద్‌లో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పంబ ఆరాట్టు ఉత్సవం..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



హుజురాబాద్ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం మండల పూజ మహోత్సవాలలో భాగంగా ఆలయ ప్రధాన పూజరులు, ఆలయ కమిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో మాలలు ధరించిన వందలాది మంది అయ్యప్ప స్వాములు అత్యంత భక్తిశ్రద్దలతో అయ్యప్ప స్వామి పంబ ఆరాట్టు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సర్వంగా సుందరంగా అలంకరించిన రథోత్సవంపై అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించి, ఆలయం నుండి హుజురాబాద్ పట్టణ పురవీదుల గుండా గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి శరణుఘోష చెబుతూ, పాటలు పాడుతూ, ఆటలు ఆడుతూ పేటతుల్లి ఆడారు. స్వామి వారి వనయాత్రలో భాగంగా కొత్తపల్లి నాగేంద్ర స్వామి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించగా, పట్టణంలో అయ్యప్ప స్వామి భక్తులు ముఖ్యంగా మహిళలు రథోత్సవానికి అడుగడుగున బిందెలతో నీళ్ల పోస్తూ, మంగళహారతులతో అయ్యప్ప స్వామికి గడపగడపకు నిరజనాలు పలికారు. మూడు గంటల పాటు సాగిన ఈ ఉత్సవంలో ఆలయ ప్రధాన పూజరులు, గురుస్వాములు స్వామివారికి కోనేరులో చక్రస్నానం చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ గురుస్వాములు కొత్త అశోక్‌రెడ్డి, ఈదులగంటి రవీందర్‌రెడ్డి, సత్యనారయణ, శివనాథుని వేణు, కన్నం దొరై రాజ్, వెంకట్రావ్, పిల్లి సమ్మయ్య, గుడి సమ్మయ్య, వర్దిని రవీందర్‌రావులతో పాటు వందలాది మంది ఈ ఆరాట్టు ఉత్సవంలో పాల్గొన్నారు.

## అంబాలలో వైన్ షాప్ ఎదుట గ్రామస్థుల ఆందోళన..

కమలాపూర్, ప్రభాత వార్త:

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామంలో ప్రధాన రహదారిపై ఉన్న వైన్ షాపును ఉన్న చోటు నుండి వెంటనే తరలించాలంటూ అక్కడ ఉన్న కాలనీ వాసులు ఆందోళన, నిరసన గత రెండు రోజుల నుండి చేపట్టారు. శనివారం కాలనీలోని మహిళలు, పెద్దలు వైన్ షాప్ ఎదుట బైఠాయించి వైన్ షాపును ఇక్కడి నుండి తరలించే వరకు షాపును ఓపెన్ చేయవద్దని నిరసన వ్యక్తం చేశారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికి పట్టించుకోవడం లేదని, ఎటువంటి న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వైన్ షాపుకు వచ్చి పోయే మద్యం ప్రియులతో మహిళలకు ఇబ్బంది కలుగుతుందని, షాప్ పరిసర ప్రాంతాల్లో మూత్ర విసర్జన చేయడంతో దుర్వాసన వస్తుందని, భరించలేకపోతున్నామని వాపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలను, పురుషలను అదుపులోకి తీసుకున్నారు. ఎక్సైజ్ సిఐ గాదే రమ్య సంఘటన స్థలానికి చేరుకుని కాలనీ మహిళ సమస్యలను విని అట్టి సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. వైన్ షాప్ వద్ద సెక్యూరిటి పెట్టి రక్షణ కల్పిస్తామని, మహిళలకు హామీ ఇచ్చారు. అనంతరం పోలీసులు దగ్గరుండి వైన్ షాపును ఓపెన్ చేయించారు.



## విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

-ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి

వీణవంక, ప్రభాత వార్త:





విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి అన్నారు. శనివారం వీణవంక మండల కేంద్రంలోని కేరళ స్కూల్ లో కరస్పాండెంట్ పి. మనోజ్ సారథ్యంలో ట్రినిటీ విద్యసంస్థల ఆధ్వర్యంలో ఇంటర్ స్కూల్స్ క్రీడలు ఏర్పాటు చేయగా దీనికి ముఖ్య అతిధిగా ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాస్ తో పాటు ఎస్ఐ ఆసిఫ్, సర్పంచులు నీల కుమార్, జ్యోతి రమేష్ లు జ్యోతి ప్రజల్వన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల పట్ల మక్కువ చూపాలని, క్రీడలు విద్యార్థులకు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడలతో జాతీయ స్థాయిలో ఎదిగితే ఉద్యోగాలు సాధించవచ్చన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి, క్రీడల పట్ల మక్కువ చూపాలని కోరారు. మొబైల్ వాడకం తగ్గించి ఆటల్లో గెలుపు, ఓటములని సమానంగా స్వీకరించాలన్నారు. ప్రత్యేక క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని క్రీడలు ఆడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ గ్రూప్ చైర్మన్ జాన్ థామస్ తో పాటు భూపాలపల్లి, సిరిసిల్ల, కరీంనగర్, మంచిర్యాల విద్యార్థులతో స్కూల్స్ యాజమాన్యం, బోధకులు పాల్గొన్నారు.

## రైతులకు రూ. 2 కోట్ల 10 లక్షల పంట రుణాల పంపిణీ

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం పోతారం సింగిల్ విండో పరిధీలోని పోతారం, రాజారం, గొల్లపల్లి, రాంపూర్ గ్రామాలకు చెందిన రైతులకు రూ. 2 కోట్ల 10 లక్షల స్వల్ప దీర్ఘకాలిక రుణాలను సింగిల్ విండో చైర్మన్ ఐలనేని సాగర్ రావు అందజేశారు. ఈ మేరకు దీర్ఘకాలిక రుణాలు 14 మందికి రూ. 80 లక్షలు స్వప్పకాలిక రుణాలు 154 మందికి రూ. ఒక కోటి 30 లక్షలు మంజూరు చేయగా వీటికి సంబంధించిన చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ధరూరు కెడిసిసి బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్, సింగిల్ విండో డైరెక్టర్లు సీఈవో గంగాధర్ లు పాల్గొన్నారు.

## మల్యాలలోని సోనియమ్మ గుడి వద్ద బర్త్‌డే వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:

ఏఐసిసి అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బ్లాక్ చౌరస్తా వద్ద గల సోనియమ్మ గుడి వద్ద ఈ సందర్భంగా బర్త్ డే కేక్ ను కత్తిరించి సంబరాలు నిర్వహించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొంగ ఆనంద్ రెడ్డి, మాజీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ళ సతీష్ రెడ్డి, మాజీ ఎంపిపి దారం ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వినయ్, నాయకులు కంచర్ల లక్ష్మణాచారి, కిషన్ రెడ్డి, స్వామి రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీకాంత్, మోహన్, గంగారెడ్డి, నక్క అనిల్, ముద్దం శ్రీనివాస్, గంగాధర్, ప్రశాంత్, కోరేపు వెంకటేష్, శనిగరపు తిరుపతి, బాబు, రామాంజనేయులు, హరినాథ్, అంకం భాస్కర్, ఆగంతపు వంశీధర్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి మెరుగైన విద్య, వైద్యం అమలు చేయిస్తాం

**- సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈసారి జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్‌ను గెలిపిస్తే మెరుగైన విద్య, వైద్యం అమలు చేయిస్తామని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. శనివారం సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 3వ ఇంక్లయిన్, ఎస్అండ్‌పి జిఎం ఆఫీస్ గ్రౌండ్‌లో దాసరి సురేష్ అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లా డారు. సింగరేణిలటో సిఐటి యు గెలుస్తే విద్యా వైద్యం మెరుగుదల కోసం కృషి చేస్తా మని, ఈ సారి జరిగే గుర్తింపు ఎన్నికల్లో ఉదయించే సూర్యుని గుర్తుకు ఓటు వేసి సిఐటియుని గెలిపించాలని కోరారు. అనం తరం జిఎం ఆఫీస్ గ్రౌండ్‌లో ఎస్అండ్‌పిసి సిబ్బం దితో కూడా వారు మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మేదరి సారయ్య, మెండే శ్రీనివాస్, పి.శ్రీనివాస రావు, వంగల రాములు, రాజేంద్ర ప్రసాద్, తిప్పారపు రాజు, దాసరి సురేష్, సాయికృష్ణ, సాగర్, పాపారావు, ఐ.రమేష్, కనకయ్య, బిక్షపతి, కాటు రమేష్, దశరథ రెడ్డి, శ్రావణ్, రాజేందర్, గొల్ల రాజేందర్, సందీప్, రామ నర్సయ్య, ప్రవీణ్ తదితరులున్నారు.



# ఉచిత బస్సు ప్రయాణంలో వికలాంగులను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- తెలంగాణ వికలాంగుల నెట్వర్క్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనరల్ సెక్రటరీ అనంతుల నాగరాజు**

ముత్తారం, ప్రభాతవార్త.

ఇచ్చిన మాట ప్రకారం ఉచిత బస్సు ప్రయాణంలో కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులను విస్మరించడం సరైంది కాదని తెలంగాణ వికలాంగుల నెట్వర్క్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనరల్ సెక్రటరీ అనంతుల నాగరాజు, రాష్ట్ర కో ఆర్డినేటర్ బండి సత్యం, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గజలె సతీష్, గుగ్గిల్ల సువర్ణ, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వెల్మబాపు రెడ్డి, నిమ్మతి ఆశాలు, సతీష్, సరిత, రాజశేఖర్ రెడ్డి, టాంక్ జైదేవ్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం దివ్యాంగులకు ఉచిత బస్ ప్రయాణం, 6వేల పెన్షన్ ఇస్తానని చెప్పి విస్మరించడం, దివ్యాంగురాలికి ఉద్యోగ భద్రత అని చెప్పి కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగం ఇవ్వడం బాధాకరమని, వికలాంగులు అంటేనే సామాజికంగా, ఆర్థికంగా, కుటుంబ పరంగా వెనుకబడిన వారు అని, ముఖ్యంగా అన్ని వర్గాల కంటే సమాజంలో అత్యంత వివక్షతకు గురవుతున్నారని, వికలాంగులకు ఇచ్చే ఎలాంటి రాయితీ అయిన అది బిక్ష కాదని, వికలాంగులకు ఉన్న హక్కని, కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన సందర్భంగా వికలాంగులు ఎంతో ఆశతో ఆలోచనతో ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎలాంటి ఆలోచన లేకుండా నిష్పక్షపాత ధోరణితో మహిళలకు ఎలాగైతే ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందు పరిచినట్లుగా వికలాంగులకు సైతం ఆర్టీసీ బస్సులలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికి వెళ్లిన ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించాలని కోరారు. అలాగే ఎలాంటి పథకం చేపట్టిన 5శాతంకు తగ్గకుండా వికలాంగులకు బడ్జెట్, 4శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.



## ఎఐటియుసిలో చేరిన వివిధ సంఘాల నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.




సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా శనివారం జిడికె 1వ ఇంక్లయిన్, 2వ ఇంక్లయిన్‌లలో శనివారం జరిగిన రెండు గేట్ మీటింగ్‌లలో టిబిజికెఎస్ యూనియన్ నాయకులు రామగిరి అంకుల్, కె.మురళీ ఆధ్వర్యంలో రిలే డి షిఫ్ట్, రిలే సి షిఫ్ట్‌లకు చెందిన టిబిజికెఎస్‌కు చెందిన కార్యకర్తలు దాదాపు వంద మంది ఎఐటియుసిలో చేరారు. వీరికి ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శులు ముస్కు సమ్మయ్య, మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామిలు పాల్గొని యూనియన్ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణిలో ఏడవ సారి జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో కార్మిక వర్గం కోసం కృషి చేస్తున్న ఎఐటియుసిని నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎఐటియుసి జిడికె 1వ ఇంక్లయిన్ ఫిట్ కార్యదర్శి మానాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెల్లి పోషం, సంకే అశోక్, రంగు శ్రీనివాస్, పెర్క మహేందర్, పి.నాగేందర్, బోగ సతీష్ బాబు, గొడిశెల నరేష్, కలవేణి రాజేష్, ఉప్పులేటి తిరుపతి, ఎ.నగేష్, గన్నెర్ల చంద్రయ్య, ఎండి.సలీం, సిర్ర మల్లికార్జున్, కొప్పుల లింగయ్య, టి.తిరుపతి, వినయ్, సంపత్ రావు, దేవేందర్ రెడ్డి, క్రిష్ణ, పెరుమాండ్ల రమేష్ గౌడ్, పి.నరేష్, మడ్డి కిరణ్ తదితరులున్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియా గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల పరిధిలోని స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత రాధాకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి, నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ రుణం ప్రజలు గమనించి కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టినందుకు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మహిళలు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీని 10లక్షలకు పెంపును నేటి నుంచి అమలు చేయడం గొప్ప విషయమని అన్నారు. అన్న మాట ప్రకారం అధికారంలోకి రాగానే వాగ్దానం నెరవేర్చుకొని మాట నిలబెట్టుకున్నాడని సిఎం రేవంత్ రెడ్డిని కొనియాడారు. ఆరు గ్యారెంటీలను పక్కాగా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, చిలుక సతీష్, ధన్నాయక్ దామోదర్ రావు, శ్రీగిరి శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య, పన్నాల రాములు, కుమార్ కిషోర్, కౌన్సెలర్లు దున్నపోతుల రాజయ్య, చింతల రాజు సునీత, నిషాధారాఫిక్, కళ్ళపల్లి జానీ, సిద్ధ తిరుపతి, మోబిన్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో శనివాం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఈ రోజు ఆరు గ్యారెంటీ అమలులో భాగంగా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ముందుగా సోనియా గాంధీ జన్మదిన కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం మాటాల్డఉతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుందని నిరూపణ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవనపల్లి చక్రపాణి, మార్క రాజు, తిరుపతి రెడ్డి, రమేష్ రెడ్డి, అవినాష్, సాయిలు, పూర్ణ చందర్, గొడిశెల సతీష్, విజయ్, సంపత్, అజయ్, రమేష్, రాజిరెడ్డి, సునీత, అనిత, స్వరూప, స్వర్ణలత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గనులపై సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని మైన్స్, డిపార్ట్‌మెంట్‌లలో ఐఎన్‌టియుసి డివిజన్ ఉపాధ్యక్షులు కొత్త సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలోసోనియా గాంధీ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంచారు. 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ అని అన్నారు. కార్యక్రమంలో నాయకులు అక్రమ్, కార్పొరేటర్ శంకర్ నాయక్, అక్బర్ అలీ, సంపత్ రెడ్డి, కృష్ణ, సత్యనారాయణ, పైడిపల్లి ప్రభాకర్, రాజిరెడ్డి, నరేష్, ప్రవీణ్, సైదులు, శ్యాం తదితరులున్నారు.

## నేడు విజన్న విజయోత్సవ ర్యాలీ

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలుపొంది అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసి తొలిసారి నియోజక వర్గానికి విచ్చేస్తున్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుకు సుల్తానాబాద్ మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు అంతటి అన్నయ్య గౌడ్, మినుపాల ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య, కుమార్ కిషోర్‌లు మాట్లాడుతూ ఎమ్మెల్యే విజ్జన్నకు స్వాగతం పలికేందుకు ఆదివారం 10గంటలకు గర్రెపల్లి నుంచి బైక్‌ల ద్వారా సుల్తానాబాద్ మీదుగా పెద్దపల్లి చేరుకోవడం జరుగుతుందని అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణ పరిధిలోని ఎన్టీఆర్ చౌరస్తా లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతిగౌడ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణి చేశారు. అనంతరం ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షులు కడారి శంకర్ ఆద్వర్యంలో పట్టణ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ ఆసుపత్రిలో పెషెంట్లకు పండ్లు పంపిణి చేశారు. అసెంబ్లిలో నూతనంగా విజయం సాధించిన ఎమ్మెల్యేలు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మేడిపల్లి సత్యం ప్రమాణ స్వీకారం సందర్భంగా బాణసంచా కాల్చి స్వీట్లను పంపిణి చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు రిటన్ గిఫ్టుగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటుకు చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించినందుకు రాష్ట్ర ప్రజలందరికి హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతూ కాంగ్రెస్ పాలన అంటేనే ప్రజా పాలన అని అన్నారు. మొదటి రోజు ప్రగతి భవన్ కంచెలు బద్దలు కొట్టి ప్రజలంద ˇరికిస్వాగతం పలికి ప్రజలకు ప్రతిపక్ష ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులకు నిషేదం విదించిన సచివాలయం పత్రికా మీడియాకు ప్రజలకు స్వేచ్ఛగా సచివాల యంలోకి రావచ్చని స్వాగతం పలికిన సిఎం రెవంతర్ రెడ్డి, సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా ఆరు గ్యారంటీలలో ఒకటి మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు సంతకాలు చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఈ తెలంగాణ ప్రభుత్వం సిఎం రెవంత్‌రెడ్డిఅమలు పరుస్తారని విశ్వాసం వ్యక్తంచేస్తూ దొరగడిల పాలనకు కాంగ్రెస్ ప్రజా పాలనకు తేడా ప్రజలు చూస్తారని ఈసందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి సిఎం రెవంత్‌రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు చెబుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ భూంరెడ్డి, కౌన్సిలర్ మానస గంగయ్య గౌడ్, కొట్టె అశోక్,ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షులు కడారి శంకర్, మాజి ఎంపిటిసి ముద్దసాని రంగన్న, మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, నాయకులు నిజానపురం చందు, మావురం రాములు, మండల యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి కునమల్ల రాజశేఖర్, పట్టణ కిసాన్ సెల్ బొడిగే తిరుపతి, నెల్లి సంతోష్, గుంటి స్వరూప శ్యామ్, మాజీ వార్డు మెంబర్లు శ్రీనివాస్ గౌడ్, కల్లపల్లి కనుకయ్య, నూనె చందు, విజయ్, కళ్యాణ్, శ్రీనివాస్, కరుణాకర్, యామ తిరుపతి, దూసఅనసూయ కైలాసం, జహంగీర్, పెరిమల, వెంకటరాములు, రెహమాన్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

రామడుగు ప్రభాతవార్త:



అఖిల భారత కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు మండల కేంద్రంతోపాటు దేశరాజ్‌పల్లి గ్రామంలోని ప్రశాంత్ భవన్‌లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్, కాడే శంకర్, మండల పరిషత్‌ఉపాధ్యాక్షులు పూరేళ్ల గోపాల్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులు కంకణాల శ్రీనివాస్, కట్ల శంకర్, బాపురాజు, అసిఫ్ జక్కుల బాబు, కర్ణం శ్రీనివాస్, సోషల్ మీడియా ఇంచార్జీ జవ్వాజి అజయ్, జెట్‌పల్లి వీరయ్య, కుమార్, ఒగ్గరి రాజు, తిరుపతి, హనుమంతు, రవి, భువన్ కుమార్, దేవ కిషన్, గాధం మాణిక్యం, పర్శరాం, బిరెడ్డి సంతోష్‌రెడ్డి, వెంకటేష్, అనిల్, ఆంజనేయులు, సలావుద్దిన్, అంజయ్య, బాబా, తదితరులు పాల్గోన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, అనుచరులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్.

తిమ్మాపూర్ ,ప్రభాత వార్త:

ˇమండలంలోని ఎల్‌యం డి కాలనీలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎలక్ట్రానిక్ వస్తువులను మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అనుచరులు దొంగతనానికి పాల్పడి 16 గాలి పంకలను,మూడు గీజర్లను,ఏసీలను,మిగతా ఫర్నీచర్‌ను దొంగతనం చేయడం జరిగిందని,ఈ విషయం స్దానికుల ద్వారా తెలుసుకొని ప్రభుత్వ అధికారులకు తెలియజేయడం జరిగిందని వెంటనే స్పందించిన అధికారులు జరిగిన దొంగతనంపై విచారణ చేసి గాలిపంకలను,ఏసీలను,గీజర్లను స్వాధీనం చేసుకున్నారని,మిగతా ఫర్నీచర్ కు సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపించడం లేదని ప్రభుత్వ ఆస్తులను దొంగతనం చేసిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పై చట్టరిత్యాచర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోలు రమేష్,పోలు రాము,మామిడి అనిల్ కుమార్, గూడ కమలాకర్ తదితరులుపాల్గోన్నారు.

## వాగేశ్వరీలో విద్యార్ధులకు అవగాహన సదస్సు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



మండలంలోని రామక్రిష్ణా కాలనీలో గల వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్ధులకు స్పోర్ట్ మెటీరియల్స్,బయోమెడికల్ అప్లికేషన్స్ కి సంబందించిన అవగాహన సదస్సును నిర్వహించినట్లుగా కళాశాల ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జేఎన్‌టీయూ ఫ్రొపెసర్ తిరుమల చారీ హజరై విద్యార్ధులకు స్పోర్ట్స్ మెటీరీయల్,టిష్యు ఇంజనీరింగ్, బయోమెడికల్స్ సంబందించిన, పాలీమార్స్,స్పోర్స్ మెటీరియల్స్ మన నిత్య జీవితంలో ఎలా ఉపయోగిస్తున్నాం అని వివరించారు.అలాగే వీటీని వివిద రకాల సర్జరీకి సంబందించిన స్పోర్స్ పాలీమర్స్‌ను ఆస్పత్రుల్లో ఎలా ఉపయోగిస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి ది.శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు సి.హెచ్ ప్రకాశ్ రెడ్డి,విశ్వనాధ్,వినోద్,ప్రిన్సిపాల్ సీహెచ్ శ్రీనివాస్,హెచ్ఓడి సంధ్యారెడ్డి.అధ్యాపకులు,విద్యార్ధులు పాల్గోన్నారు.

## ఘనంగా తెలంగాణ తల్లీ సోనియమ్మ జన్మదిన వేడుకలు..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

యూపీఏ మాజీచైర్మన్ అఖిలభారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనీయా గాంధీ జన్మదిన వేడుకలను తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి ఆద్వర్యంలో మండలంలోని నుస్తులాపూర్ చౌరస్తా వద్ద కేకు కోసీ సోనీయమ్మ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా రమణారెడ్డి మాట్లడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాహకారం చేసిన సోనీయా గాంధీకి ఋణపడి ఉంటామని ప్రజాసంక్షేమమేలక్ష్యంగా పని చేస్తామని అని అన్నారు.రామక్రిష్ణా కాలనీలో మాచర్ల అంజయ్యగౌడ్,అలుగునూర్‌లో కాల్వ మల్లేశ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహంచారు.ఈకార్యక్రమంలో సీనీయర్ నాయకులు కార్యకర్తలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.




చొప్పదండి వార్త



## పద్మశాలి గుర్తింపు కార్డుల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మండల పద్మశాలి సంఘం అద్యక్షులు మచ్చ రమేష్ పట్టణ అద్యక్షులు దండే రాజయ్య ఆద్వర్యంలో జిల్లా శాశ్వత సభ్యత్వాల గుర్తింపు కార్డులు పంపిణి కార్యక్రమం చొప్పదండి పట్టణంలోని చేనేత సహాకార సంఘ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి ఇప్పనపల్లి సాంబయ్య, జిల్లా ప్రధానకార్యదర్శి వల్లాల క్రిష్ణహరి, మండల గౌరవ అద్యక్షులు గాజంగి రాములు, జిల్లా కార్యదర్శి ఎన్నం మునిందర్, మండల ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి రమణయ్య, చేనేత సహాకార సంఘం అద్యక్షులు అనుమండ్ల నర్సయ్య,గాజంగి మల్లేశం,పోరండ్ల శ్రీనివాస్, వంగ నరేష్, సామల శ్రీనివాస్ఎలిగేటి మల్లేశం, ఎన్నం మనోహర్, దూస రమేష్, అలుస లక్ష్మినారాయణ, వల్లాల నాగేష్, సిరిపురం శ్రీనివాస్, గుండ నర్సయ్య, కళ్యాణపు శ్రీనివాస్, దూస సతీష్, బోగ లక్ష్మణ్, ప్రసాద్, అలిశెట్టి ఇస్తారయ్య, బిల్లా రమేష్, పచ్చునూరి లక్ష్మిపతి, దూస మురళి, గుడిమల్ల భూమేష్, చిందం భూపతి, పోలు రవి, కులబందువులు, తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



ఎఐసిసి మాజి అద్యక్షురాలు సోనియాగాందీ జన్మదినం సందర్బంగా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, సామాజిక సేవకులు కొత్తూరి మహేష్ ఆద్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణి చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాతగా వారు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు వారికి కృతజ్ఞతగా పుట్టినరోజు కానుకగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు మంచి మెజార్టీతో కాంగ్రెస్ పార్టీకి అధికారం అందించడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్వేష్, చింటూ, అఖిల్, సన్నీ, బండారి రాజేష్, పవన్, హేమంత్, అక్షయ్, ఒంకార్, నరేష్, రాహుల్, తదితరులు పాల్గోన్నారు.

## కేసీఆర్ కోలుకోవాలని కొండగట్టు అంజన్న సన్నిధీలో పూజలు

మల్యాల, ప్రభాత వార్త:

భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షులు మాజీ సిఎం కేసీఆర్ తన నివాసంలో కాలు జారిపడి తుంటి ఎముక విరిగి ఆసుపత్రిలో చేరగా శస్త్ర చికిత్స జరిపిన దరిమిలా ఆయన త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ భారత రాష్ట్ర సమితి చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు శనివారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధీలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్ పేరిట స్వామివారికి అభిషేకాన్ని నిర్వహించి అర్చకుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, జడ్పిటిసి రామ్ మోహన్ రావు, బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి తో పాటు పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మల్లన్న సన్నిధిలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉద్యమకారులు

ఓదెల, ప్రభాత వార్త:



పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి ఆలయంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ మల్లిఖార్జున స్వామి ఆలయంలో తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ ఆయు రారోగ్యాలతో ఉండాలని ప్రజలకు మరింత సేవలు అందించాలని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ.... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 1200 మంది అమరవీరులు, వేల మంది ఉద్యమకారుల పోరాటాన్ని, కష్టాన్ని చూసి చెల్లించిపోయి సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని, వారిని తెలంగాణ ప్రజలు ఎప్పటికి మర్చిపోరని గుర్తు చేశారు. రాష్ట్రంలో అమరవీరులకు, తెలం గాణ ఉద్యమ కారులను గుర్తించకపోవడం చాలా బాధకరమని అందుకే వారిని ప్రజలు గద్దె దింపారని అన్నారు. నేడు అసెంబ్లీలో శాసన సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న వారందరికి శుభాకాంక్షలు తెలిపారు. సిఎం కేసీఆర్ ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారంలో అమరవీరులకు, ఉద్యమకారులకు ప్రత్యేక స్థానం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, స్వతంత్ర్య సమరయోధుడిగా గుర్తింపు, పెన్షన్ వచ్చేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. పెద్దపల్లి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవాలని ఆకాంక్షతో నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న చింతకుంట విజయ రమణ రావు కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముద్దమల్ల రమేష్, ఎండి. సర్వర్, సామ రాజేందర్, జంగం కొమురయ్య యాదవ్, రాజిరెడ్డి, పరపాటి రమణారెడ్డి, పెద్దిరెడ్డి రమణా రెడ్డి, చింతకుంట వెంకట రెడ్డి, గుంటి చేరాలు, జలపతి రెడ్డి, యాసం రమేష్, అనుకూరి పురుషోత్తం రెడ్డి, పుల్కల దయాకర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఉప్పుల సదయ్య, అలుగుపల్లి రవీందర్ రెడ్డి, మాచర్ల రవీందర్, మద్దూరి బాలయ్య, జున్నుతుల రవీందర్ రెడ్డి, మద్దూరి మొండయ్య, మల్లేశం, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, తీగల మల్లయ్య, పిల్లి రాజయ్య, మొగిళి, కొమురయ్య, సుద్దాల మల్లేష్, గెల్లు రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

**-సోనియాగాంధీ జన్మదినోత్సవం సందర్బంగా రెండు గ్యారంటీలు ప్రారంభం**
**-ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు**
**-ఇందిరాభవన్‌లో కేక్‌కట్ చేసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**
**-కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చిందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కేక్‌కట్ చేశారు. కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు నిరుద్యోగుల ఆత్మ బలిదానాలకు ముగింపు పలుకాలని, తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చేందుకు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేశారని అన్నారు. సోనియాగాంధీ నిర్ణయం చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబ డుతుంది. దశాబ్దాల తెలంగాణ ప్రజల కల నెరవేర్చిన దేవత సోనియాగాంధీ. ఉద్యమ నాయకుడిగా కెసిఆర్‌కు రెండు సార్లు అధికారం అప్పగించిన స్వార్థ పూరిత రాజకీయాలతో ఉద్యమ ఆకాంక్షలు మరిచా రన్నారు. కెసిఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలని, ప్రజలు మార్పు రావాలని కోరుకు న్నారని, కాంగ్రెస్‌కు అధికారం అప్పగించారన్నారు. కేవలం 38 లక్షలతో ప్రాజెక్ట నిర్మాణం చేపట్టే అవకాశమున్నా రీడిజైనింగ్ పేరిట లక్ష కోట్లు ప్రజలపై అప్పుల భారం మోపారు. కాళేశ్వరం నిర్మాణ లోపాలు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉందన్నారు. తుమ్మడిహెట్టి నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమాన విద్యా అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. నిరుద్యోగుల కోసం ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపడుతామని అన్నారు. సోనియాగాంధీ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం మహిళలకు గౌరవం దక్కింది. నిరుపేదలకు ఆరోగ్య భద్రత కోసం ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల వరకు అందజేస్తున్నామన్నారు. దశాబ్ద కాలంగా ఆరోగ్య శ్రీ కెసిఆర్ నిర్వీర్యం చేశారు. రాజకీయాలకు అతీతంగా ఆరు గ్యారంటీలు కాంగ్రెస్ అమలు చేస్తుంది. ఆరు గ్యారంటీలు అమలుచేస్తే ఉనికి కోల్పోతాం అని ఉలిక్కి పడుతున్నారన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందరికీ అందిస్తాం. గ్యాస్ సిలిండర్ అందిస్తామని అన్నారు. దశాబ్ద కాలంగా గృహ నిర్మాణం కనుమరుగు అయింది. 2009లో కాంగ్రెస్‌పార్టీ ప్రారంభించిన 4000 గృహ నిర్మాణం ఇళ్లు కొనసాగించారు. రైతులకు ఏటా 15000 పెట్టుబడి సాయంతో పాటు భూమి లేని నిరుపేదలకు కూడా ఏడాదికి 12 వేలు అందిస్తామని అన్నారు. ఆటో డ్రైవర్లకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని అన్నారు. ఆటో యజమానులు ఆందోళన చెందవలసిన పని లేదు. ప్రతి ఆటో యజమానికి ఏడాదికి 12 వేలు ఆర్థిక సాయం అందిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆపన్నులకు అన్నార్తులకు అండగా నిలిచేలా అందరినీ కలిసి సమస్యలు వినడం ప్రజాస్వామ్య పునరుద్ధరణ సంకేతం అని అతీతంగా ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిరి నాగభూషణం, బండ శంకర్, కొత్త మోహన్, రాజేంధర్, దుర్గయ్య, పుప్పాల అశోక్, మన్సూర్, బాలకృష్ణరెడ్డి, కమటాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీవిష్ణు చరిత్ర పారాయణ సాప్తాహం

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని చింతకుంట చెరువు సమీపంలోని శ్రీ సూర్య నారాయణ, ధనలక్ష్మి సమేత శ్రీ ధన్వంతరి దేవాలయంలో గత ఆదివారం ప్రారంభమైన శ్రీవిష్ణు చరిత్ర పారాయణ సప్తాహం శనివారం ముగిసింది. ఉదయం కలశ ఉద్వాసన, పూజ, భక్తులు కళాశాలతో ప్రదక్షిణలు చేసి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈనాటి కార్యక్రమంలో డా. రాజన్న, పాల్తేపు శంకర్, గట్టు రాజేంధర్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, డా. ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పలు గ్రామాలలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంతో పాటు పోత్కపల్లి, కొమిర గ్రామాలలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు అదే విధంగా బిసి హస్టల్ విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో ఆరు గ్యారంటీలలో రెండు పథకాలు అమలు చేస్తున్న సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ జన్మదినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగిందని, సోనియమ్మ జన్మదినం సందర్భంగా మధ్యాహ్నం నుండి మహిళలకు ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగులో ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని, ఆరోగ్య శ్రీ 10 లక్షల వరకు పెంచడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓదెల ఎంపిటిసి బోడకుంట లక్ష్మి చిన్న స్వామి, మాజీ ఎంపిటిసి బోడకుంట శంకర్, చింతం కుమారస్వామి, గోశిక రాజేశం, గడిగొప్పుల సంతోష్, తీర్థాల రాజన్న, తీర్థాల వీరయ్య, నాగపురి రవి, మీనుగు సంతోష్, క్యాతం వెంకన్న, రామినేని స్వామి, కొండ్ర లక్ష్మణ్, రేగుల సదానందం, గడిగొప్పుల నరేష్, చెరుకు మహేష్, పిట్టల రవి, నోముల మాధవ రెడ్డి, ఆకునూరి కుమార్, ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు మార్కా సతీష్, తాళ్ళపల్లి సునీల్, ఆసంశెట్టి కృష్ణ, ఎండి అజిత్, కొమిరె గ్రామంలో సర్పంచ్ మూల ఉమావతి, ప్రేమ్ సాగర్ రెడ్డి, ఉప సర్పంచ్ గోలి లింగారెడ్డి, మాజీ సర్పంచ్ జక్కుల వెంకట స్వామి, లింగాల కిషన్ రెడ్డి, గోలి నాగరాజు, పోత్కపల్లి గ్రామంలో ఆళ్ళ సుమన్, వంగ శ్రీనివాస్ రెడ్డి, రజినీకాంత్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.



రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీర్‌బాబును ముత్తారం మండల యూత్ కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. 5 సార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది, మరోసారి ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల మంత్రిగా నియమితులైన సందర్భంగా పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జక్కుల సాయి గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు చింతం అంజి, పందుల రాజ్‌కుమార్, కొట్టె రాజు, అల్లం నరేష్, దాసారపు సంజీవ్ తదితరులున్నారు.

## 13న మండల సర్వసభ్య సమావేశం

పెగడపల్లి - ప్రభాతవార్త :

ఈ నెల 13న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించన్నునట్లు ఎంపిడివో పుల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తామని, మండల ఎంపిటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

# 60 యేండ్ల తెలంగాణ కలను సాకారం చేసిన
## అంబరాన్నంటిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**చిగురుమామిడి, ప్రభాతవార్త**

అరవై యేండ్ల తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కలను సాకారం చేసిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజున మండల కేంద్రంలోని బస్టాండు చౌరస్తాలో ఘనంగా నిర్వాహించారు. ముఖ్య అతిథులుగా జడ్పీటీసీ గీకురు రవీందర్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీల్లో మొదటి హామీ మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అమలు చెయ్యడం జరిగిందని, ఇట్టి కార్యక్రమం సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉన్నదని, భవిష్యత్‌లో ఈతెలంగాణ రాష్ట్రం సుభీక్షంగా ఉండబోతుందని, అన్ని వర్గాల వారికి ఆమోద యోగ్యమైన కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన అందుతుందని జడ్పీటీసీ అన్నారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా మహిళలకు ఆర్‌టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంలో భాగంగా బస్టాండు ఆవరణంలోకి వచ్చిన బస్సులను ఆపి పూల మాలలతో అలంకరించి, బస్సులోని ప్రయాణీకులకు స్వీట్లు పంచిపెట్టి, రాబోవు స్టేజీ వరకు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాల్లు ఉచితంగా బస్సు ప్రయాణం చేసి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల నాయకులు, చిటుమల్ల రవీందర్, దాసరి ప్రవీణ్‌కుమార్, పూదరి వేణుగోపాల్, బుర్ర శివలీల, ఒరుగంటి భారతి, పోలు స్వప్న, బోయిని స్వేచ్ఛ. కోనేటి రాములు, పొన్నం సంపత్, చింతపూల నరేందర్, ఎండీ షాబొద్దిన్, కాటం సంజీవ్‌రెడ్డి, ఎనగంధుల లక్ష్మన్, బోయిని సురేష్, ఎండీ కుతుబుద్దిన్, బోయిని నరేష్, చాడ మహిపాల్‌రెడ్డి, పోటు మల్లారెడ్డి, బోయిని వంశీకృష్ణ, ఎండీ షారుఖ్, కంతాల మహిపాల్‌రెడ్డి, గంధం చంద్రయ్య పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి పునర్నిర్మాణ ఆలయంకు విరాళం అందజేసిన దాతలు



**కొడిమ్యాల,ప్రభాతవార్త :**

కొడిమ్యాల మండలం కేంద్రంలో పుననిర్మాణం జరుగుతున్న శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన వాస్తవ్యులు రాచర్ల శ్రీనివాస్ స్వరూప రాణి కుమారుడు సాయితేజ కుటుంబ సభ్యులు ఆలయ నిర్మాణానికి రాజపోషకులుగా చందాదారులు రూ. 50,116/- అర్చకులు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయ పూజారి నాగరాజు రమేష్ మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రారంభానికి ముస్తాబవుతున్నది. డిసెంబర్ 13 నుండి 17 వరకు వివిధ కార్యక్రమాలు, ఆలయ ప్రతిష్ట మహోచ్ఛవం ఉంటుందని, అనంతరం ప్రతిరోజూ అన్న వితరణ కార్యక్రమం జరుగుతుందని, గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పూజారి నాగరాజు రమేష్ శనివారం తెలిపారు. ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి మంగళ శాసనములతో ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉచిత బస్ ప్రయాణంలో వికలాంగులకు అవకాశం కల్పించాలి



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా దివ్యాంగులకు ఉచిత బస్ ప్రయాణం,6000 పింఛన్ ఇస్తానని చెప్పి విస్మరించడం దివ్యాంగురాలికి ఉద్యోగ భద్రత అని చెప్పి కాంట్రాక్టు పద్దతిలో ఉద్యోగం ఇవ్వడం బాధాకరమని, వికలాంగులు అంటేనే సామాజికంగా ఆర్థికంగా కుటుంబపరంగా వెనుకబడిన వారు అని, ముఖ్యంగా అన్నివర్గాల వారి కంటే సమాజంలో అత్యంత వివక్షతకు గురవు తున్నార న్నారు. వికలాంగులకు ఇచ్చే ఎలాంటి రాయితీ అయిన అది బిక్ష కాదు, వికలాంగులకు ఉన్న హక్కు, కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన సందర్భంగా వికలాంగులు ఎంతో ఆశతో ఆలోచనలతో ఉన్నారు. ప్రభుత్వం ఎలాంటి ఆలోచన లేకుండా నిష్పక్షపాత ధోరణితో మహిళలకు ఎలాగైతే ఉచిత ప్రయాణం కల్పిస్తున్నారో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరచినట్లుగా వికలాంగులకు సైతం ఆర్టీసి బస్సులలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికి వెళ్లిన ఉచిత బస్ ప్రయాణాన్ని కల్పించాలని అన్నారు. ప్రభుత్వం ఎలాంటి పథకం చేపట్టిన 5 శాతం తగ్గకుండా వికలాంగులకు బడ్జెట్, 4 శాతం ఉద్యోగ అవకాశాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా దివ్యాంగుల సీనియర్ నాయకులు లంకదాసరి శ్రీనివాస్, బండి సత్యనారాయణ, మహమ్మద్ అజ్గర్ ఖాన్, మాసం నర్సయ్య, గొల్లపల్లి శ్రీధర్, చంద్రశేఖర్, నక్క లచ్చయ్య, గురువయ్య, బెదిగం రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్ బాల్ పోటీలకు గాయత్రి విద్యార్థి ఎంపిక



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

సౌత్ ఈస్ట్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ ఫుట్‌బాల్ పోటీలకు గాయత్రి డిగ్రీ అండ్ పిజి కళాశాల విద్యార్థి ఎంపికయ్యారు. శాతవాహన యూనివర్శిటీలో గురువారం నిర్వహించిన యూనివర్శిటీ లెవల్ ఫుట్‌బాల్ పోటీలలో విద్యార్థి కె.మనోజ్ గెలుపొంది యెనోపోయా కర్ణాటక డీమ్డ్ టూ బి యూనివర్శిటీ వారు జాతీయ స్థాయిలో ఈ నెల 11 నుంచి 15 వరకు నిర్వహించే 2023-24 సౌత్ ఈస్ట్ జోన్ ఇంటర్ యూనివర్శిటీ ఫుట్ బాల్ టోర్నమెంట్‌కు ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ గాయత్రి విద్యా సంస్థలో చదివే విద్యార్థులకు క్రీడలలో ప్రాధాన్యత ఇస్తూ క్రీడా నైపుణ్యాలు పెంపొందించటం జరుగుతుందని, క్రీడలలో విద్యార్థులు రాణించాలని సూచనలు చేస్తూ విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.రవీందర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన విజన్న

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



పెద్దపల్లి నియోజక వర్గ శాసన సభ సభ్యునిగా చింతకుంట విజయ రమణా రావు శనివారం అసెంబ్లీలో జరిగిన సమావేశంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన పెద్దపల్లి ప్రజలకు రుణ పడి ఉంటానని, పెద్దపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ అభివృద్ధిలో రాష్ట్రంలో ముందు వరుసలో నిలుపుతానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# టిపిఎస్ మండల అధ్యక్షునిగా తాటికాయల నర్సయ్య

**పర్వతగిరి, డిసెంబర్ 9, ప్రభాతవార్త**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని సోమవారం గ్రామానికి చెందిన తాటికాయల నర్సయ్యను తెలంగాణ అంబేద్కర్ సంఘం పర్వతగిరి మండల అధ్యక్షునిగా నియమించినట్లు నియమ పత్రమును జారీ చేసినట్లు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షునిగా నియమితులైన తాటికాయల నర్సయ్య మాట్లాడుతూ మండలంలోని తెలంగాణ అంబేద్కర్ సంఘం కోసం బలోపేతం చేస్తామని నమ్మకంతో నియమించిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులకు అధ్యక్షులు వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్యకి హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

ధర్మపురి వార్త

# మానకొండూర్‌లో ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు





**మానకొండూర్, ప్రభాతవార్త :**

మానకొండూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సోనియాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం చేసి, కేక్‌కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రవీంద్రచారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియాగాంధీ రుణాన్ని రాష్ట్ర ప్రజలు తీర్చుకొని ఆమె జన్మదినం సందర్భంగా గిఫ్ట్‌గా అధికారాన్ని ప్రజలు అందించాలరని తెలిపారు. రాష్ట్ర మహిళలకు ఆర్టిసి బస్సుల్లో ప్రయాణం ఉచితం ఇచ్చిన హామీ నేటినుండి సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా అమల్లోకి రానుందని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతిహామీని నెరవేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తాల్లపల్లి సంపత్‌గౌడ్, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, గసికంటి సంపత్, రామిడి తిరుమల్‌రెడ్డి, మర్రి ఓదెలు, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, దేవేంద్ర, కొండ్ర శంకర్, మండల నాయకులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మంచి కార్యక్రమం
## జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పద్మ

**చందుర్తి, ప్రభాతవార్త.**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించడం మంచి కార్యక్రమమని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షులు ముస్కు పద్మ మల్లారెడ్డి అన్నారు. శనివారం ఆమె మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డి చేపట్టిన సంక్షేమ ప్రభుత్వ పథకాలు ప్రజలను ఎంతగా ఆకట్టుకున్నాయో అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పాలన అదేవిధంగా ఉంటుందని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఇచ్చిన హామీలను మొదటి విడతగా సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పథకాన్ని 10లక్షలకు పెంచడం అభినందనీయమని అన్నారు. పేద మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ సహకారంతోనియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు.



## ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు ఖుష్



వేములవాడ, ప్రభాతవార్త:
ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం శనివారం నుంచి అమలులోకి వచ్చింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ప్రయాణం చేసి ఎంతో సంబరపడ్డారు. చిత్త ప్రయాణం ప్రారంభమైన రోజు వేములవాడ ఆర్టీసీ బస్టాండ్‌లో మహిళల సందడి నెలకొంది. ఆర్టీసీ డిపో మెనేజర్, పట్టణ టౌన్, రూరల్ సిఐలు ఉచిత ఛార్జిల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ అవకాశాన్ని మహిళలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఉచత ప్రయాణం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



వేములవాడ, ప్రభాతవార:
కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలను శనివారం వేములవాడ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు గావించి కోడె మొక్కును చెల్లించుకున్నారు. అనంతరం ఆలయం ముందు భాగంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని, సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషఖరంగా ఉందని అన్నారు. సోనియా గాంధీకి గిఫ్ట్‌గా తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారని పేర్కొన్నారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకటస్వామి, కౌన్సెలర్లు బింగి మహేష్, వంగల దివ్య శ్రీనివాస్, నాయకులు కూరగాయల కొమురయ్య, పుల్కం రాజు, పాత సత్యలక్ష్మి, సూగూరి లక్ష్మి, చిలుక రమేష్, పులి రాంబాబు గౌడ్, పీర్ మహమ్మద్, కనికరపు రాకేష్, నాగుల రాము గౌడ్, వస్తాదు కృష్ణ గౌడ్, కోయల్ కార్ మస్తాన్, నాగుల విష్ణు, కోలాకాని రాజు, తోట రాజు, తోటల హరి, బొజ్జ భారతి, అక్కనపల్లి నరేష్, ముప్పిడి శ్రీధర్, ముంజ మహేందర్, కూర దేవయ్య, అబ్దుల్ రజాక్, దండుగుల తిరుపతి, కోయినేని శ్రీనివాస్, అరుణ్ తేజ చారి, నాగుల మహేష్, లింగంపల్లి కిరణ్, గంటల ప్రకాష్, సాబీర్, కుతాడి రాజేశం, సిరిగిరి శ్రీకాంత్, బొందిలా మహేష్, మహాదేవుని అంజయ్య, మండే రాజు, దాడి మల్లేశం, వలి, మర్రిపల్లి రాజు, ఆటో లింగం తదితరులున్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 9 ప్రభాతవార్త :
కేయూ మొదటి గేటువద్ద సోనియాగాంధీ జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యూత్‌కాంగ్రెస్ హన్మకొండ జిల్లా ఉపాధ్యక్షులు అల్వాల కార్తిక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు కన్న కలలు సహకారం చేసిన సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్రం ఏర్పాటు చేఇన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను విజయవంతం చేసి సోనియాగాంధీకి తెలంగాణ ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టె కుమారస్వామి, మీర్ ఇమ్రాన్, అజ్మత్, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బీమా వినయ్‌కుమార్, నియోజకవర్గ ప్రధానకార్యదర్శి మాదాసి శివకుమార్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు షంషీర్‌బేగ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అజ్మీర సునీల్‌కుమార్, భూక్య మనితేజ, ధరావత్ మహేష్ లకావత్ గోపిచంద్, వంగాల వర్షిత్, కేయూ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకుంటది..

### కోనరావుపేటలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా



కోనరావుపేట,ప్రభాతవార్త
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నిలబెట్టుకుంటదని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. శనివారం కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఫిరోజ్ పాషా మాట్లాడుతూ ప్రజలు మెచ్చె పాలనను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ఇప్పటికే ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ప్రజా ధర్బార్‌లను నిర్వహించడం జరిగిందన్నారు. మిగితా వాటిని సైతం త్వరలోనే ఆచరణ సాధ్యమయ్యేలా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రజలు విశ్వాసం ఉంచి, కాంగ్రెస్ పట్టం కట్టారని, వారి నమ్మకాన్ని పూర్తిగా వినియోగించుకుంటామన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ పాలనలో సబ్బండ వర్గాల అభివృద్ధి సాధ్యమై, ఇందిరమ్మ పాలన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రుక్మిణి,అబ్దుల్ రశీద్, బొర్ర రవీందర్, వెంగళ వెంకన్న, తాళ్లపల్లి ప్రభాకర్, రవీందర్‌రెడ్డి, లింబయ్య, ఎల్లయ్య, శ్రీనివాస్, సదానందం, సత్యం, మనోజ్‌లతో పాటు ఆయా గ్రామాల కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
జగిత్యాల ఎమ్మెల్యేగా శాసనసభలో శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు.

## గడ్డివాము దగ్ధం..

### -రూ.20 వేల నష్టం

### -ప్రభుత్వం అదుకోవాలంటున్న బాధిత రైతు

కోనరావుపేట,ప్రభాతవార్త
కోనరావుపేట మండలం కనగర్తి గ్రామంలో ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైంది. గ్రామానికి చెందిన జిల్లెల లక్ష్మారెడ్డి తన పంట పొలం వద్ద గడ్డిని కుప్పలుగా చేసి, నిల్వ చేశాడు. కాగా ప్రమాదవశాత్తు గడ్డి కట్టలకు మంటలు అట్టుకోని కాలిపోయాయి. ప్రమాదాన్ని గమనించిన రైతు వెంటనే ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో, సిబ్బంది వచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికి, కట్టలు కాలిపోయాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ. 20 వేల వరకు నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపారు. నష్టపోయిన తనను ప్రభుత్వం అదుకోవాలని కోరాడు.



# మంథని వార్త

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



చందుర్తి, ప్రభాతవార్త.
అఖిల భారత కాంగ్రెస్‌పార్టీ అధినేయిత్రి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాని ౨ ప్రసాదించిన సోనియా గాంధీ జన్మదిన వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద సోనియా గాంధీ చిత్రపటం వద్ద కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిని నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామిలు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రసాదించిన సోనియా గాంధీ రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించడం అభినందనీయమని అన్నారు. సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా రాష్ట్ర మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ఉచితమని, అలాగే రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని 10లక్షలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మిగతా గ్యారెంటీలను కూడా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. సోనియా గాంధీ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముసుకు ముకుంద రెడ్డి, కనక రాజు, ముస్కు పద్మ మల్లారెడ్డి, గొట్టె ప్రభాకర్, పుల్కం మోహన్, పులి సత్యం, పర్శ రాములు, దూది శ్రీనివాస్‌తోపాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు



గోదావరిఖని, ప్రభాతవార్త.
రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యేగా గెలిచి శనివారం రాష్ట్ర అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను హైదరాబాద్‌లో కాంగ్రెస్ శేణులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో నాయకులు దీటి బాలరాజ్, పెంచాల తిరుపతి, కార్పొరేటర్ మహంకాళి స్వామి, జనగామ శ్రీనివాస్, ఉల్లంగుల రమేష్, సాగి సంతోష్ రావు, ఐలయ్య తదితరులున్నారు.

## అయ్యప్పస్వాముల పాదయాత్రను విజయవంతం చేయాలి

రాయపర్తి, డిసెంబర్ 9, ప్రభాతవార్త
ఈ నెల 11న మండల కేంద్రంలోని బస్ ఆవరణం నుండి పాలకుర్తి వరకు అయ్యప్పస్వాముల పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని అయ్యప్పస్వాముల భక్తమండలి సభ్యులు తెలిపారు. ఈ సంరద్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని, ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి కృప కటాక్షాలు పొందాలని అన్నారు.

# మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ఐఎన్‌టియుసి సింగరేణి ఎన్నికల మేనిఫెస్టో విడుదల

మొదటి పేజి తరువాయి..



ఈ సందర్భంగా ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టియుసికి సంబంధించిన మేనిఫెస్టోను మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాటడుతూ కాంగ్రెస్ పార్టీ పూర్తి సహాయ, సహకారాలు ఐఎన్‌టియుసికి ఉంటాయని, కోల్‌బెల్ట్ వ్యాప్తంగా సింగరేణి కార్మికులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను భారీ మెజారిటీతో గెలిపించినందుకు యావత్ కార్మిక లోకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఈ నెల 27న జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టియుసి అన్ని ఏరియాలలో భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ఎనర్జీ మంత్రి బటి ్ట విక్రమార్క నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించటంలో ఐఎన్‌టియుసి ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ జాతీయ కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్, ఐఎన్‌టియుసి సెంట్రల్ క్యాంపెనింగ్ ఇన్‌ఛార్జి వికాస్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పెంపుతో పేద కుటుంబాలకు మేలు





**- మహాలక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం**

**- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**- ఆర్‌టిసీ బస్సులో ప్రయాణించిన కలెక్టర్ తదితరులు**

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ ౦౯, ప్రభాతవార్త:** రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సహాయం పరిమితి 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షలకు పెంచడంతో పేద కుటుంబాలకు ప్రయోజనం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం మహాలక్ష్మీ, చేయూత పథకాలను ప్రారంబించిన అనంతరం జిల్లాలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యానికి నిర్దేశించిన పథకాన్ని అంబేద్కర్ చౌరస్తాలో, ఆరోగ్య శ్రీ పరిమితిని 10 లక్షలకు పెంచే చేయూత పథకాన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కలెక్టర్ అనురాగ్ జయంతి లాంచనంగా ప్రారంబించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం జీరో చార్టీ టికెట్‌ను, ఆరోగ్య శ్రీ లోగో పోస్టర్‌ను కలెక్టర్ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రాజీవ్ ఆరోగ్య శ్రీ ఎంపానల్డ్ ఆసుపత్రుల్లో రాజీవ్ ఆరోగ్య శ్రీ వైద్య సహాయ పరిమితి పెంపు అమలులోకి వస్తుందన్నారు. ఆరోగ్య శ్రీ కింద ఒక ప్యామిలీకి 10 లక్షల రూపాయల వరకు వైద్య సహాయం అందించడానికి ప్రభుత్వం తీసుకున్న ఇంపార్టెంట్ స్టెప్‌తో ఆరోగ్య శ్రీ ఎంపానల్డ్ ఆసుపత్రుల్లో పది లక్షల వరకు చికిత్సలు ఉచితంగా లబిస్తాయని తెలిపారు. ఈ రోజు సంతోషకరమైన రోజని కలెక్టర్ పెర్కొన్నారు. ఈ పథకం కింద జిల్లాలోని 1,73,974 పేద కుటుంబాలకు లబ్ది చేకూరనుందన్నారు. మహిళలకు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యానికి నిర్దేశించిన మహాలక్ష్మి పథకం మంచి పథకమని మహిళా సాదికారిత దోహదం చేస్తుందన్నారు. ముఖ్యంగా పేద మహిళలకు ప్రయాణ ఆర్థిక బారం తగ్గుతుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, మహిళ్యా ప్రయాణికులతో కలిసి ఆర్టీసీ బస్సులో అంబేద్కర్ చౌరస్తా నుంచి రగుడు వరకు బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, జిల్లా రవాణా అధికారి కొండల్‌రావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుమన్ మోహన్‌రావు, జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ మురళీదర్‌రావు, జిల్లా ఆసుపత్రి ఆర్ఎంఒ సంతోష్, జిల్లా ఆరోగ్యశ్రీ టీం లీడర్ తిరుపతి, సిరిసిల్ల డిపో మేనేజర్ మనోహర్, ట్రాఫిక్ ఇంచార్జి ఎస్ సారయ్య, మెకానికల్ ఇంచార్జి ఎకె ఖాన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి, పట్టణ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్, సీనియర్ నాయకులు నాగుల సత్యానారయణ గౌడ్, గడ్డం నర్సయ్య, ఆకునూరి బాల్‌రాజు, కనమేని చక్రదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ముత్తారం, ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీర్‌బాబును ముత్తారం మండల బిసి సెల్ అధ్యక్షులు అల్లం కుమారస్వామి ఆధ్వర్యంలో ఖమ్మంపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమాలలు వేసి, పూలబొకే అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముత్తారం మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు అల్లం కుమారస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రిగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియమితులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంతేగాకుండా రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బగ్గని మొగిలి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బగ్గని శ్రీనివాస్, తీర్థాల స్వామి, తీర్థాల విజయ్ కుమార్, కలిశెట్టి రాజేందర్, తన్నీరు రాజేశం, వేల్పుల రమేష్, లైశెట్టి వెంకన్న, అల్లం లక్ష్మి రాజ్యం, తీర్థాల సదయ్య, దుంద్ర మధూకర్ తదితరులున్నారు.



# ఆటోలో ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న విద్యార్థులకు రక్షణ ఏదీ ?

## విద్యాశాఖ దృష్టి సారించి తల్లిదండ్రులకు తెలియపరచాలి

**చిగురుమామిడి, ప్రభాతవార్త:** చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రభుత్వ, ప్రభుత్వామోధిత పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు ఆటోల్లో ఇతర వాహనాల్లో రావడం పరిపాటి అయింది. అయితే ఆటోల్లో వెళ్ళే విద్యార్థులు ఓవర్‌లోడ్‌తో బాటు వెనకాల ఎటువంటి రక్షణ లేకుండా నిలబడి వెళ్తున్న దృశ్యాలను స్థానికులు, బాటసారులు ఫోటోలు, వీడియోలు తీసి సోషల్ మీడియాలో పెట్టి తగు జాగ్రత్తలు చెబుతున్నారు. ఇట్టి అంశంపై విద్యాశాఖ దృష్టి సారించి ఆయా పాఠశాలల యాజమాన్యాలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తుగా తెలియపరిస్తే ప్రమాదాల నివారణతో బాటు విద్యార్థులకు నష్టం జరగకుండా ఉంటుందని విద్యాభిమానులు, విద్యా ప్రియులు అంటున్నారు. ప్రమాదం జరగక ముందే జాగ్రత్త పడితే మంచిదని సలహాలు కూడా ఇస్తున్నారు.



# రాజన్నను దర్శించుకున్న దేవాదాయ శాఖ జాయింట్ కమీషనర్ రామకృష్ణ




**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని శనివారం దేవాదాయ శాఖ జాయింట్ కమీషనర్ రామకృష్ణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. కోడె మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం ఇవ్వగా, ఆలయ ఎఈవో ప్రతాప నవీన్ స్వామి వారి ప్రసాదాలను అందించారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి అదనపు కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రిగా నియమితులైన పొన్నం ప్రభాకర్‌ను పెద్దపల్లి అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలను ఓడించి ఘనత చాటిన మేడిపల్లి సత్యం

**- నేడు కొండగట్టు అంజన్న చెంతకు సత్యం రాక**

**- కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం**



**మల్యాల, ప్రభాత వార్త:** పొలిటికల్ సైన్స్‌లో పిహెచ్‌డి పొంది చొప్పదండి నియోజకవర్గంలో గతంలో గెలిచిన ఇద్దరు ఎమ్మెల్యేలను ఓడించి సత్తా చాటిన కాంగ్రెస్ పార్టీకి చెందిన మేడిపల్లి సత్యం ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఆయన శనివారం అసెంబ్లీ సాక్షిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నేరుగా ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకునేందుకు రానున్నారు. ప్రజాక్షేత్రంలో 2013 నుండి చొప్పదండి నియోజకవర్గంలో పోటి చేసి రెండుసార్లు ఓటమికి గురైన్నప్పటికి ప్రజా సేవకే తన జీవితం అంటూ ఎక్కడ ఆపద వచ్చినా అక్కడ నేరుగా వచ్చి వారిని కలిసి తనదైన శైలిలో అందరికి మేడిపల్లి సత్యం ఉన్నాడు అంటూ తన మార్క్ వేసుకున్నాడు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం జరిగిన ఎన్నికల్లో పోటి చేసి ఓటమికి గురైనప్పటికి ఎక్కడ తగ్గకుండా రెండోసారి ప్రయత్నం కూడా 2018లో చేసి ఓటమికి గురయ్యారు. అయినప్పటికి తనదైన శైలిలో నియోజకవర్గంలో పై పట్టు సాధించి మూడోసారి కూడా ఎన్నికలకు సిద్ధమై నియోజకవర్గంలో ప్రధాన అంశాలపై దృష్టి సారించి ప్రతి ఒక్కరికి మేడిపల్లి సత్యం అంటూ తన ప్రచార పర్వాన్ని కొనసాగించారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధి కోసం కూడా ఆయన తనదైన శైలిలో అఖిలపక్షాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించి భక్తుల కు బాటగా నిలిచారు. నియోజకవర్గంలోని ప్రధానమైన సమస్యలతో పాటు ప్రజాసంబంధాలతో ఎప్పటికప్పుడు మామేకమై పార్టీ శ్రేణులతో కలిసి ప్రజలకు దగ్గరగా ఉండే ప్రయత్నం చేసి అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత ఆయనకు తోడుగా నిలవడం, భారీ మెజార్టీతో విజయం సాధించడం వల్ల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉత్సాహం నిలిపింది. కొండగట్టు అభివృద్ధి కోసం పలుమార్లు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఆందోళనలు, ధర్నాలు చేపట్టి భక్తులకు సౌకర్యాలు కల్పించాలన్న నినాదం ఈరోజు తనకు కలిసొచ్చిన అంశంగా మారగా అదే కొండగట్టు ఆంజనేయ స్వామివారికి తన గెలుపు, నాకు సహకరించిన స్వామివారి ఆశీస్సులతో పాటు ప్రజల అభిమానానికి కృతజ్ఞతలు తెలిపేందుకు గాను కొండగట్టుకు వస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. బలవంతపూర్ స్టేజీ నుంచి కొండగట్టు వరకు భారీ బైక్ ర్యాలీతో పాటు అనంతరం కొండగట్టుకు వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.